


# బీసీలకు 42 % రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్రపతిని కలుస్తాం

❑ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 28:** స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా ఉపాధి, అవకాశాలలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్నాయి ఆగస్ట్ 5,6,7 తేదీల్లో ముఖ్యమంత్రి, లోకసభ ప్రతిపక్ష నాయకులు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు రాష్ట్రపతి అపాయింట్మెంట్ అడుగుతున్నాం ఆగస్టు 5,6,7 తేదీల్లో దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కాంగ్రెస్ కూటమి ఎంపీలు, రాజ్యసభ సభ్యులు, తెలంగాణలోని అన్ని పార్టీల నేతలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు రాజ్యసభ సభ్యులు ఢిల్లీ వెళ్తున్నాం తెలంగాణలోని ప్రతి బీసీ బిడ్డ ఢిల్లీ రావాలి బీసీ, మేధావులు కుల సంఘాలు అన్ని పార్టీల నాయకులు ఢిల్లీ వచ్చి బీసీల 42 శాతం రిజర్వేషన్లు తెచ్చుకుందాం గతంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫిబ్రవరి 4 2024 లో తీసుకున్న నిర్ణయం ప్రకారం కుటుంబాల వారిగా సర్వే జరిపి అందుకు సంబంధించిన నివేదికను సబ్ కమిటీ ద్వారా పరిశీలన చేసి కేబినెట్ లో ఇచ్చి ఫిబ్రవరి 4,2025 రోజు సంవత్సరం కాలంలో దానిని ఆమోదించుకున్న విషయం తెలంగాణ ప్రజలకు తెలుసు మార్చి 17 బిల్లు 3,4 తెలంగాణ శాసన సభ ద్వారా అన్ని రాజకీయ పార్టీల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక బిల్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం, విద్య ఉపాధి అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రెండు బిల్లులు శాసన సభ ఆమోదించి 22 మార్చ్ గవర్నర్ కి పంపడం జరిగింది గవర్నర్ న్యాయ సలహాలు తీసుకుని 30 మార్చ్ రాష్ట్రపతి ఆమోదం కోసం పంపడం జరిగింది రెండు బిల్లులు బిల్లు నంబర్ 3,4 రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉన్నాయి రాష్ట్రపతి ,గవర్నర్ నిర్ణయాలపై సుప్రీంకోర్టు,చెన్నై హైకోర్టు తీర్పులు జరుగుతున్న పరిణామాల్లో బీసీ లకు గతంలో 34 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఉండే పరిస్థితి నుండి మాజీ ముఖ్యమంత్రి ఫ్యూడలిస్ట్ పార్టీ అధినేత బీసీ కాళ్ల మోకుతాడు వేసి 2018 చట్టం ప్రకారం 50 శాతం లోపల రిజర్వేషన్లు అని తెచ్చి దానిని తగ్గించారు ఈనెల 7 తారీకు ఆర్డినెన్స్ చేశాం.. 14 తారీకు గవర్నర్ గారికి ఆర్డినెన్స్ పంపించడం జరిగింది గవర్నర్ దగ్గర నుండి ఆర్డినెన్స్ 2018 పంచాయతీ రాజ్ చట్టం లో ఉన్నటువంటి 50 కాబ్ ఎత్తివేస్తూ మేము ఇప్పటికే 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేశాం దానిని మీరు ఆమోదించి రాష్ట్రపతి కి పంపారు దానిని తీశేయమని విజ్ఞప్తి చేశాం గవర్నర్ దగ్గర నుండి సానుకూలంగా వస్తుందని ఎదురు చూస్తున్నాం హైకోర్టు ఎన్నికల నిర్వహించాలని తేదీలను ప్రకటిస్తుంది కేంద్రం నుండి రావలసిన బిల్లులు గ్రామపంచాయతీ నిధులు పంచాయతీ యాక్ట్ ప్రకారం రావడం లేదు మా ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి ఉండాలని మా నాయకత్వం ఢిల్లీ లో ఇచ్చిన మాట ప్రకారం దాని అమలు పరుస్తూ పోవాలని ఇటీవల ఢిల్లీ వెళ్లినప్పుడు కానీ కేబినెట్ లో కూడా ముక్తకంఠంతో ఈ అభిప్రాయం పై స్పష్టంగా ఉన్నాం కేంద్రం జోక్యం చేసుకొని రాష్ట్రపతి దగ్గర ఉన్న బిల్లులు ఆమోదింప చేయాలి బీజేపీ నాయకత్వానికి కార్యకర్తలతో సహా పార్టీలో ఉన్న బీసీ నాయకులు అరవింద్ , బండి సంజయ్, ఈటల రాజేందర్, ఆర్ కృష్ణయ్య ,లక్ష్మణ్ ఐదుగురు బీసీ ఎంపీలు ఉన్నారు ..వారిని అడుగుతున్నాం రాష్ట్రపతి దగ్గర ఉన్న బిల్లును ఆమోదింప చేయాలి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు దానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు బీజేపీ బీసీ నాయకత్వం దాని ఖండించి బలహీన వర్గాలకు మద్దతు తెలుపాలని రిక్వెస్ట్ చేశాం గతంలో కేశవరావు , నేను వాకిటి శ్రీహరి, మహేష్ గౌడ్ , బలహీన వర్గాల శాసనసభ్యులు ఎంపీలు అందరం కలిసి చేతులెత్తి దండం పెట్టాం తెలంగాణ ఉద్యమం లాగ స్ఫూర్తి దాయకంగా బలహీన వర్గాలకు అవకాశం వస్తుంది 90 శాతం కి పైగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయం జరపాలని కోరు కుంటున్నాం శాసనసభలో నిజాయితీగా బిల్లులకు మద్దతు తెలిపారు ఇప్పుడు ఈ బిల్లుకు మోకాలు అడ్డుతున్నారు కడుపులో కత్తులు పెట్టుకొని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు అయినా ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది కేబినెట్ లో కూడా నిర్ణయించాం , రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు రాష్ట్రపతి అపాయింట్మెంట్ అడుగుతున్నారు దేశంలో ఉన్న కాంగ్రెస్ మిత్రపక్షాలతో పాటు 100 మంది పైగా ఎంపీలు , రాజ్యసభ సభ్యులతో సహా తెలంగాణ లో ఉన్న ప్రతి శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు ఎంపీలు, మంత్రులు ఆగస్టు 5,6,7 తేదీల్లో ఢిల్లీ వెళుతున్నాం తెలంగాణ లో ఉన్న బీసీ మేధావులు,నాయకులు , కుల సంఘాలు ఆనాడు తెలంగాణ ఉద్యమం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఏ విధంగా పోరాడేమో ఈ కీలక మైన దశలో మనం అలా పోరాడాలి గ్రామీణ ప్రాంతాల్లో మనకు వచ్చే 42 శాతం రిజర్వేషన్లు కాపాడుకోవడానికి మనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకునే బాధ్యత క్షేత్రస్థాయిలో ఉన్న అన్ని కుల సంఘాలది , బీసీ సంఘాలది , బీసీ మేధావులది మా ముఖ్యమంత్రితో సహ మేము చిత్తశుద్ధితో ఉన్నాం ముఖ్యమంత్రి ,ఉపముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు, క్యాబినెట్ మా నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం మేము కట్టుబడి ఉన్నాం ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొంటున్నారు బీసీ మేధావులు బీసీ కుల సంఘాలు అందరూ ఢిల్లీకి వచ్చి పాల్గొనాలి 50 శాతం రిజర్వేషన్ల పై మాట్లాడే రామచంద్రరావు న్యాయవాది ఇందిరా సహాని కేసులో స్పష్టంగా ఉంది.. ఎప్పుడైతే ఎంపైరికల్ డాటా ఉంటుందో రాష్ట్రాలు స్వయంగా ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని చెప్పింది రాష్ట్ర ప్రభుత్వం 150 ఇళ్లకు ఒక గ్రూపుగా చేసుకుని అన్ని రకాల చర్యలు తీసుకొని లీగల్ ఎక్కడ ఇబ్బందులు లేకుండా కొంతమంది మేము సమాచారం ఇవ్వలేదు అని చెబితే బీసీ మేధావుల సలహాల మేరకు మరోసారి ఆన్లైన్ అవకాశం కల్పించాం మండల కార్యాలయాల్లో ,ప్రజా కేంద్రాల్లో నమోదు చేసుకున్నారుకామారెడ్డి బీసీ డిక్లరేషన్లు పారదర్శకంగా అమలు చేస్తున్నాం 1 శాతం కూడా మా చిత్తశుద్ధిని శంకించకుండా చేసాం.సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ ఏకగ్రీవంగా ఈ అంశాలు చర్చించింది రాష్ట్రపతి దగ్గర ఉన్న బిల్లుల పఐ సమయ దాటిపోతుంది కోర్టు ఎన్నికలు జరపాలని చెబుతుంది ఇబ్బందులు పడుతున్న దృశ్య రాష్ట్రపతి ని ప్రజాప్రతినిధులు అందరం కలిసి వేడుకుంటున్నాం ఈ బిల్లును ఆమోదించింది ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల తర్వాత 50% కాబ్ వెళ్లిపోయింది ఇప్పుడు రాష్ట్రంలో 29% బీసీ ,15% ఎస్సి ,10% ఎస్టి తో 64% నడుస్తుంది కాబ్ ఒక్కసారి ఓపెన్ అయిన తరువాత ఇబ్బందులేంటి ఆర్గ్యుమెంట్ లో కూడా ఉంది ఆగస్టు 5,6,7 తేదీల్లో అన్ని పార్టీల నేతలు ఢిల్లీకి రావాలి ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. ఆర్ కృష్ణయ్య అంటే గౌరవం మౌనంగా ఉండొద్దు 5,6,7 తేదీల్లో ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి నాయకత్వం వహించండి మీ పార్టీ వాళ్ళని ఒప్పించి ఐదుగురు ఎంపీలను తీసుకొని రండి మొన్న ఢిల్లీ వెళ్లినప్పుడు ఎంపైరికల్ డేటా తో ఉన్న అంశాన్ని దేశానికి రోల్ మోడల్ గా ఉన్న దానిని దేశం మొత్తం చూపెట్టాం సాంకేతికంగా సలహాలు సూచనలు ఉంటే మీ దగ్గరికి రావడానికి సిద్ధంగా ఉన్నాం మాకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలని ఆశ తప్ప మాకు ఏమీ లేదు కాంగ్రెస్ కూటమి లోక్సభ , రాజ్యసభ నాయకులు తెలంగాణ లోని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు 5 ,6 ,7 తేదీల్లో ఢిల్లీలో పాల్గొంటాం ఇన్ని దశలు దాటి రాష్ట్రపతి దగ్గర ఆమోదం కోసం వచ్చింది రాష్ట్రపతి నిర్ణయం కొరకు సుప్రీంకోర్టు దగ్గర నిర్ణయాలు ఉన్నాయి మాకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సైబరాబాద్ కమిషనరేట్‌కు కొత్త వెబ్‌సైట్

❑ పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

❑ సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి






**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 28:** సైబరాబాద్ పోలీసులు తమ పునర్‌రూపకల్పన చేసిన అధికారిక వెబ్‌సైట్ హెచ్టిటిపిఎస్://సైబరాబాద్ పోలీస్.జిఒవి.ఇన్ ను ప్రారంభించారు. ఇది పారదర్శకతను పెంచడానికి, పౌర-కేంద్రీకృత సేవలను బలోపేతం చేయడానికి దోహదం చేస్తుందని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ కొత్త వెబ్ సైట్ పౌరులందరికీ సులభతరంగా ముఖ్యమైన సమాచారం, సకాలంలో నవీకరణలను తెలుసుకోవడానికి దిక్సూచిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ పునర్నిర్మించిన వెబ్‌సైట్ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు అవసరమైన సేవలు, నవీకరణలను సకాలంలో అందించే కీలక సమాచార కేంద్రంగా పనిచేస్తుందని తెలిపారు. ఇది ఆధునిక యుఐ/యుఎక్స్/, మొబైల్, డెస్క్‌టాప్, టాబ్లెట్‌లలో సజావుగా యాక్సెస్ చేయడానికి రూపొందించబడిందని, వినియోగదారుల అనుభవాన్ని బాగా మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు.

**కొత్త వెబ్‌సైట్ యొక్క ముఖ్య లక్షణాలు:**

కొత్త క్యూఆర్ స్కానర్: తెలంగాణ పోలీసులకు ఇది మొదటిదని, ఈ ఫీచర్ పోలీసు అధికారుల సామర్థ్యం, పనితీరుపై పౌరులకు ప్రత్యక్ష అభిప్రాయాన్ని అందించడానికి ఉపయోగపడుతుంది.

అధికార పరిధి ఫైండర్: గూగుల్ మ్యాప్స్‌తో అనుసంధానించబడిన ఈ సాధనం పౌరులకు సంప్రదించాల్సిన సరైన పోలీస్ స్టేషన్‌ను త్వరగా గుర్తించడానికి సహాయపడుతూ రూట్ మ్యాప్ అందిస్తుంది.

సిపిఎంఎస్ సేవలు: వివిధ రకాల అనుమతులు, ఎన్‌ఓసిలు, లైసెన్స్‌ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మారథాన్‌లు, మ్యూజిక్ షోలు, సినిమా షూటింగ్‌లు, పలు ఈవెంట్,లు నియంత్రిత బ్లాస్టింగ్ ఎన్‌ఓసిలు, లైసెన్స్‌లు, లౌడ్‌స్పీకర్ పర్మిట్‌ల వంటివి ఆఫీసులో సందర్శనల అవసరాన్ని తగ్గించి దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేస్తుంది.

సైబర్ క్రైమ్ డీఫ్రీజ్ లింక్: ఈ ప్రత్యేక లింక్ సైబర్ క్రైమ్ బాధితులకు, ముఖ్యంగా ఇతర నగరాల్లో ఉన్నవారికి, వారి బ్యాంక్ ఖాతాలను ఆన్‌లైన్‌లో డీఫ్రీజ్ చేయమని అభ్యర్థించడానికి అనుమతిస్తుంది.

ప్రత్యేక సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ లింక్: పౌర సేవలలోని ఒక సురక్షిత లింక్ బాధితులను సైబర్ క్రైమ్‌లను నివేదించడానికి జాతీయ బాహ్య పోర్టల్‌కు నిర్దేశిస్తుంది.

సమగ్ర సంప్రదింపు సమాచారం: సంప్రదింపు వివరాలు, పాత్రలు, పోలీస్ స్టేషన్ సమాచారం విభాగాల వారీగా వర్గీకరించబడుతుంది.

ట్రాఫిక్ సంబంధిత సేవలు: ఈ-చలాన్ చెల్లింపులు, “సైబరాబాద్ ట్రాఫిక్ పల్స్” వంటి సేవలను యాక్సెస్ చేయవచ్చు. ట్రాఫిక్ పరిస్థితుల హెచ్చరికలను అందించడం, ట్రాఫిక్ ఉల్లంఘనలను నివేదించడానికి అనుమతిస్తుంది.

దరఖాస్తు స్థితి తనిఖీ: పాస్‌పోర్ట్ దరఖాస్తులు, పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికేట్‌ల స్థితిని సౌకర్యవంతంగా తనిఖీ చేసుకోవచ్చు.

టెండర్ వివరాలు: టెండర్లలో పాల్గొనడానికి పారదర్శకమైన అవకాశాలను కల్పిస్తూ పారదర్శక పరిపాలనను నిర్ధారిస్తుంది.

అవగాహన కార్యక్రమాలు: ప్రజల భద్రత, సైబర్ క్రైమ్ నివారణ, సామాజిక నిబద్ధత కార్యక్రమాలు, తాజా ప్రెస్ నోట్స్, వార్తలపై సమాచారాన్ని పొందడానికి వీలు కల్పిస్తుంది.

త్వరలో గన్ లైసెన్స్ హోల్డర్ల కోసం ప్రత్యేక లాగిన్‌ను కూడా చేర్చడానికి ప్రణాళికలు రూపొందించామని ప్రకటించారు. పౌర సేవలు, నిబద్ధతను మరింత మెరుగుపరచడానికి మీ సేవ వంటి ఇతర ఇ-గవర్నెన్స్ సిస్టమ్‌లతో వెబ్‌సైట్‌ను అనుసంధానించడానికి చురుకుగా అన్వేషిస్తున్నామని పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తెలిపారు.

# అంతర్జాతీయ అవుట్రిచ్ అవార్డు సాధించిన శ్రీవిద్యను సన్మానించిన, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై, 28:** మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలోని నేరేడ్మెట్ డివిజన్ కు చెందిన శ్రీవిద్య బడే వినోద్ అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ శనిసినాటీ ఒహియో ప్రఖ్యాత డార్విన్ టి. టర్నర్ స్కాలర్ షిప్,మరియు అంతర్జాతీయ అవుట్రిచ్ అవార్డును సాధించినందుకు శ్రీవిద్యను మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సత్కరించారు. శ్రీవిద్య తన 16 సంవత్సరాల చిన్న వయసులో అమెరికా లాంటి దేశంతో పోటీపడి అవార్డు సాధించడం మొట్టమొదటి దళిత విద్యార్థి కావడం అది మన మల్కాజ్గిరి వాస్తవ్యులు కావడం విశేషమని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అభినందించారు. ఈ అవార్డు సాధించడం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు ఘనంగా సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో బిట్ల వెంకటేశ్వర్లు,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ ఎస్టీ పిఓఏ ఆక్ట్ డివిఎంసి మెంబర్ దుంపల శరణ్ గిరి శ్రీవిద్య తల్లిదండ్రులు వినోద్ కుమార్, నవిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి





**మేడ్చల్– 28:(నవభూమి బ్యూరో)** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్మల్కాజి గిరి జిల్లా అదనపు కలెక్టరువిజయేంద్రరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి లా ఆఫీసర్ చంద్రావతి తో కలిసి అదనపు కలెక్టరు (80) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధూమపానం మానండి.. ఆరోగ్యాన్ని కాపాడుకోండి..!

- జీనియస్ గ్రామర్ హైస్కూల్ కరస్పాండెంట్ జె.కిష్టారెడ్డి
- జగన్ గూడలో జీనియస్ విద్యార్థుల ర్యాలీ







**శామీర్పేట, జులై 28 (నవభూమి ప్రతినిధి) :** ధూమపానం మానండి.. ఆరోగ్యంగా ఉండండి అంటూ నినాదాలు చేస్తూ జీనియస్ విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. సోమవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధి జగన్ గూడ, సంపన్ బోల్ వీధుల్లో జీనియస్ విద్యార్థులు అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జీనియస్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ జకముకల కిష్టారెడ్డి మాట్లాడుతూ పొగ తాగడం వల్ల మనిషికి అనేక రకాల క్యాన్సర్లు ముఖ్యంగా ఊపిరితిత్తుల క్యాన్సర్, మూత్రపిండాల క్యాన్సర్ బారిన పడి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. పొగాకులో ఉండే నికోటిన్, ఆల్కలాయిడ్ మనుషుల ప్రాణాలు తీస్తుందని అన్నారు. పొగతాగే వ్యక్తి కి ఎదురుగా ఉండే వ్యక్తుల యొక్క ఊపిరితిత్తుల్లోకి కూడా ఈ పొగ వెళ్లే ప్రమాదం ఉందని తద్వారా ఇతరులు కూడా ప్రమాదం బారిన పడే అవకాశం ఉందన్నారు. ఈ ర్యాలి ద్వారా అందరికీ మంచి సందేశాన్ని అందించారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో జీనియస్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ జకముకల కిష్టారెడ్డి, ప్రిన్సిపల్ కల్పనా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఆంటోనీ ఎడ్విన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులను నిత్యం తనిఖీలు చెయ్యాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ – జూలై 28:(నవభూమి ప్రతినిధి)** ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలను మోసం చేస్తున్నాయని ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం,లాలూచి పడటం వల్ల నేడు హైదరాబాద్ సృష్టి ఫర్టిలైటీ సెంటర్లో మోసం జరిగిందని ఇప్పటికైన ఇలాంటి సంఘటన్లు పునరావృతం కాకుండా అధికారులు నిత్యం తనిఖీ చేయాలని సిపిఐ కార్యదర్శి పేర్కొన్నారు.ఈ సందర్భంగా షాపూర్ నగర్ సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకులు ఐవిఎఫ్ మరియు టెస్ట్ ట్యూబ్ పేరుతో పిల్లలు పుట్టిస్తామని అమాయక దంపతులు మోసం చేసి వేరే వారి డీఎన్ఏ తో సరోగసి ద్వారా పిల్లలను పుట్టించడం జరిగిందని దీనికి సుమారు 30 లక్షలను వసూలు చేసి బాబు పుట్టాక ఆ బాబు యొక్క డిఎన్ఏ ఆ దంపతుల డిఎన్ఏ కాదని తెలిసి అప్పుడు ఆ దంపతులతో మోసపోయామని గ్రహించేంతవరకు ఆసుపత్రి నిర్వాహకులు చెప్పక పోవడం,గతంలో కూడా ఇలాగే చేసినా తుతూ మంత్రం చర్యలు వల్ల ఇలాంటి. మోసాలు జరుగుతున్నాయని, వారి ఆసుపత్రులను సీజ్ చెయ్యడమే కాకుండా వారి డాక్టరేట్ ను కూడా రద్దు చేసి మరోసారి ప్రాక్టీస్ చెయ్యకుండా నిషేదించాలని డిమాండ్ చేసారు. ఈ ఒక్క ఆసుపత్రిలోనే కాకుండా అనేక ఆసుపత్రిలో జరుగుతు న్నాయేమోనని అనుమానం ఉన్నదని అన్ని ఆసుపత్రులపై అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ నిఘాను పెంచాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, మండల కార్యదర్శులు కే స్వామి, పి శ్రీనివాస్, ఏఐటీయూసీ కార్యదర్శి వి శ్రీనివాస్, జిల్లాకౌన్సిల్సభ్యుడునరసింహారెడ్డి,ఆశీ యాదయ్య లు పాల్గొన్నారు.

# భర్తపై భార్య హత్యాయత్నం -గాయపడిన భర్త హాస్పిటల్ చికిత్స





**కుత్బుల్లాపూర్ – జూలై 28:(నవభూమి ప్రతినిధి):** దుండిగల్ పి.యస్ పరిధిలో దారుణం జరిగింది. భార్య జ్యోతి తనను చంపాలని ప్లాన్ చేసిందని అదృష్టం బాగుండి తన ప్రాణాలతో బయటపడ్డానని భర్త రాందాస్ బాచుపల్లి పియస్ లో పిర్యాదు చేసాడు.హత్యాయత్నం జరిగిన ప్రదేశం దుండిగల్ పియస్ కి వస్తుందని జీరో ఏఫ్ఐఆర్ చేసి దుండిగల్‌కి కేసు ట్రాన్స్ ఫర్ చేసిన బాచుపల్లి పోలీసులు.వనపర్తి జిల్లా పెద్దగూడెం తండాకు చెందిన నానావత్ రాందాస్ జ్యోతి దంపతులు బాచుపల్లి పియస్ పరిది రాజీవ్ గృహకల్పలో ఇద్దరు పిల్లలతో నివాస ముంటున్నారు.. కుటుంబకలహాలతో గత మూడు సంవత్సరాలుగా దూరంగా ఉన్నారు. పెద్దమనుషుల జోక్యంతో రెండు నెలలుగా కలసి ఉంటూ ప్రగతినగర్ లో రొట్టెలు అమ్ముకుంటూ జీవిస్తున్నారు.. పరాయి వ్యక్తి మోజులో పడి తన అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్త రాందాస్ ను అడ్డుకున్న తొలగించుకోవాలన్న కుట్రతో నలుగురు యువకులతో కలిసి భార్య జ్యోతి ప్లాన్ చేసింది.ఫదకం ప్రకారం రాందాస్‌ను మద్యం తాగుదామని పిలిచిన ముగ్గురు 3 వ్యక్తులు మందు తాగించి బౌరంపేట్ సమీపంలో బీర్ సీసాలతో దాడి చేసారు.అపస్మారక స్థితిలో పడిపోవడంతో రాందాస్ మృతిచెందాడని దుండగులు అక్కడి నుండి పరారయ్యారు.అర్ధరాత్రి మెలుకువ వచ్చిన రాందాస్ రక్తపు గాయాలతో తన తమ్ముడి ఇంటికి చేరుకుని విషయాన్ని తెలిపాడు.. దీంతో ఇద్దరు కలసి బాచుపల్లి పియస్‌లో పిర్యాదు చేసారు.హత్యాయత్నం జరిగిన ప్రదేశం దుండిగల్ పియస్‌కి వస్తుందని జీరో ఏఫ్ఐఆర్ చేసి దుండిగల్ కి కేసు ట్రాన్స్ ఫర్ చేసిన బాచుపల్లి పోలీసులు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

## పీర్ల చావిడికి శంకుస్థాపన చేసిన కొలను హనుమంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ - జూలై 28:(నవభూమి ప్రతినిధి) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలో మైనారిటీ సోదరులకు నూతన పీర్ల చావిడి దాత వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి ఈద్గా భూమి పూజ కార్యక్రమం సందర్భంగా మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం మైనారిటీ సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నందిగామసత్యనారాయణ, కాసాని వీరేష్, కాసాని సుధాకర్, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, మండల్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ కలీల్ ఖాన్, నిజాంపేట్ మైనారిటీ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ షకీల్, సయ్యద్ ఫారూఖ్, సయ్యద్ షకీల్, సయ్యద్ సలీమ్, సయ్యద్ అక్బర్, మొహమ్మద్ . ఖాజా, మొహమ్మద్ చాంద్ పాషా పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రూ.5 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ - జూలై 28: (నవభూమి ప్రతినిధి) నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన జి.నర్సయ్య, జరిపేటి బ్రమేశ్వర్, వీర్ల సువర్ణ,జాలిం పవన్,యండి బషీరుద్దీన్,నక్క సురేష్ బాబు,కరల కాంత, నగల నాగమణి, జయలక్ష్మి, సంపంగి బాలమణి, టేకులపల్లి అశోక్ గౌడ్ గార్లు గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఈరోజు తన నివాసం వద్ద 5 లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## పందిళ్ళపల్లికి 40 అదనపు విద్యుత్ స్తంభాలు

చింతకాని, నవభూమి జూలై 28: పందిళ్ళపల్లి గ్రామంలో సోమవారం విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామానికి 40 విద్యుత్ స్తంభాలు మంజూరి అయ్యాయని నాగులవంచ ఏఈ ఉమామహేశ్వరి తెలియజేశారు. గ్రామంలో అదనంగా 40 విద్యుత్ స్తంభాలు వేయడం వలన విద్యుత్ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించబడతాయని, కొత్త విద్యుత్తు లైను అవసరం ఉన్న వారి సమస్య తీరిపోతున్నదని తెలిపారు. డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క గ్రామానికి అదనపు విద్యుత్ స్తంభాలు కేటాయించడం సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అనం ప్రభాకర్ రెడ్డి కొనియాడారు

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

■ జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచన





మేడ్చల్- 28:(నవభూమి బ్యూరో) ప్రజలు స్వచ్ఛతపై దృష్టి సారించాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.కూకట్ పల్లి మండలం మూసాపేట్ లోని యూపీహెచ్ఎస్ సెంటర్ ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఉమా గౌరీతో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. రోజుకు ఎంతమంది ఓపి పేషెంట్లు వస్తారని వారి నమోదు ఏవిధంగా రిజిస్టర్ చేస్తున్నారని ఆన్లైన్లో పరిశీలించారు. ఏఎంసి , బి పి షుగర్ పరీక్షలు పేషెంట్లు రెగ్యులర్ గా వస్తున్నారా అని సీజనల్ వ్యాధులపై ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారా అని, డెంగ్యూ పరీక్షలు ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. పేషంట్ల ఓపి నమోదు రిజిష్టర్లను కలెక్టర్ పరిశీలించి రోజుకు ఎంత మంది ఓపి పేషంట్లు వస్తున్నారని అడిగారు. సరిపడా మెడిసిన్ అందుబాటులో ఉంటున్నాయా అని, మందులను పరిశీలించి ఎక్సైరీ డేట్ జాగ్రత్తగా చెక్ చేసుకోవాలని కలెక్టరు సూచించారు. టిబి, ల్యాప్రోసి పేషంట్లు ఎంత మంది ఉన్నారని, ఎన్ సిడి కేసులు ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్నుపరిశీలించిరోజుకు ఎన్ని టెస్టులు చేస్తున్నారని కలెక్టరు అడిగారు. యూపీహెచ్ఎస్ బోర్డు పేరు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా పెట్టాలని కలెక్టరు మెడికల్ ఆఫీసర్ కు సూచించారు

# ఎస్సీ కులాల రోస్టర్ పాయింట్లు సవరించే వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు నిలిపేయండి

■ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య డిమాండ్





కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జూలై, 28: మాలమహానాడు పిలుపులో భాగంగా రోస్టర్ పాయింట్ల కేటాయింపు లో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేస్తున్నట్లు చేస్తున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య పేర్కొన్నారు. సోమవారం అందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్ ల తో కలిసి చెన్నయ్య హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరి చందన కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు సూచనలు పాటించకుండా సరైన ఎంపరికల్ డేటా లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణ వల్ల మాలలు విద్య ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నారని గ్రూప్-3 లో మాలలతో పాటు మరో 25 కులాలకు అన్యాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రోస్టర్ విధానాన్ని సవరించి ప్రభుత్వం గ్రూప్ 3 లోని కులాలకు న్యాయం జరిగేలా చూడాలని చెన్నయ్య డిమాండ్ చేశారు ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా గ్రూప్ త్రీ కి కేటాయించబడలేదంటే మాలలపై ప్రభుత్వం ఏ స్థాయిలో కుట్ర చేసిందో అర్థమవుతుందని, మాల మాల అనుబంధ కులాలకు 5 శాతం అవకాశాలు దక్కేలా రోస్టర్ పాయింట్లు సవరించేంత వరకు అన్ని, ఉద్యోగనోటిఫికేషన్లు నిలిపివేయాలని చెన్నయ్య డిమాండ్ చేశారు. అనంతరం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన 15 శాతం విద్య ఉద్యోగ అవకాశాలలో మాలలను ఐదు శాతానికి పరిమితం చేయడంతో పాటు 22 ,41 వ రోస్టర్ పాయింట్లు కేటాయించడం ద్వారా ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వం మాలలను అణచివేసే కుట్ర చేసిందని , ప్రస్తుత రోస్టర్ పాయింట్ల కేటాయింపు లో సవరణలు చేసి మాల మాల అనుబంధ కులాలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని మంత్రివర్గాన్ని కోరుచున్నాము అని బూర్గుల పేర్కొన్నారు.

ఇటీవల ప్రకటించిన డెంటల్ అసిస్టెంట్ సర్జన్ ఉద్యోగాల్లో ఎస్సీలకు 10 ఉద్యోగాలు కేటాయిస్తే 15 శాతం లో 5 శాతం గా ఉన్న గ్రూప్ 3 కి మూడు ఉద్యోగాలు దక్కవలసి ఉండగా కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కేటాయించడం జరిగిందని అదేవిధంగా శాతవాహన యూనివర్సిటీలో ఎస్సీలకు 6 ఉద్యోగాలు ప్రకటించగా ఐదు శాతం గా ఉన్న గ్రూప్ 3 కి రెండు ఉద్యోగాలు రావాల్సి ఉండగా ఒక్క ఉద్యోగం కూడా కేటాయించబడలేదని. ఇదేనా రాహుల్ గాంధీ కోరుకునే సామాజిక న్యాయమని ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ హరి చందన ను కలిసిన వారిలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్ , ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనందరావు, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి మరిపెల్లి శ్రీకాంత్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎం.సరళ,కే లలిత గ్రేటర్ ఉపాధ్యక్షులు పసుల విశ్వనాథ్, నాయకులు రాఘవేంద్ర, బూరుగు రమేష్, ఎల్లస్వామి, జెట్టి గిరి, పాశం గణేష్, ప్రణయ్ కుమార్, ప్రసాద్, శ్రీరామ్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మల్లిబాబు యాదవ్

కామేపల్లి,నవభూమి,జూలై 28 : కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన పలిమెల రామ్మూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.వారి దశదిన కర్మ కార్యక్రమంలో కామేపల్లి మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ రామ్మూర్తి చిత్రపటా నికి సోమవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని తెలియజేసి,వారి కుటుంబాన్ని ఓదార్చి నేను న్నానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో అర్హులైన నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు,రేషన్ కార్డు తప్పనిసరిగా ఇవ్వడం జరుగుతుందని,ఇ లాంటి పథకాలు కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదని,గ్రామంలో అవి మంజూరు కాని వారు ఎవరైనా ఉంటే నా దృష్టికి తీసుకురావా లని,అర్హులని భావిస్తే తప్ప కుండా వారికి మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు.

# చిల్డ్రన్స్ క్లినిక్‌ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్– జూలై 28:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ పైప్ లైన్ రోడ్ కోణార్క్ హాస్పిటల్ సమీపంలో డాక్టర్ జే.వికాస్ రెడ్డి, డాక్టర్ శివానిల ఆధ్వర్యంలోనూతనంగాఏర్పాటుచేసిన లిటిల్ స్టార్ చిల్డ్రన్ క్లినిక్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన హాస్పిటల్ ఏర్పాటు ఎంతో అవసరమని, ఈ ప్రాంతంలో పిల్లలకు ప్రత్యేక ఆసుపత్రి ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నాగేష్, ఎల్లా గౌడ్, పులి మహేష్, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవులపల్లి రమేశ్‌కు అక్షర కణిక పురస్కారం



**సిద్దిపేట, నంగునూర్, జులై 28–** నంగునూరు మండల కేంద్రానికి చెందిన బీసీ గురుకుల ఎంజేపీ తెలుగు అతిథి ఉపాధ్యాయుడు, దేవులపల్లి రమేశ్ కు అక్షర కణిక పురస్కారం లభించింది.

హైదరాబాద్ డి,ఐఎమ్,సి డాన్స్ స్టూడియోలో కణిక సాహిత్య సామాజిక సేవ, విద్యారంగ వేదిక, కణిక ఆత్మీయ కలయిక సందర్భంగా సాహిత్య సేవలు అందిస్తున్నందుకు గాను, కణిక వ్యవస్థాపక అధ్యక్షులు కులకర్ణి రమాదేవి,ద్యాసం సేనాధిపతి, కణిక ప్రధాన కార్యదర్శి విజయ కుమారి, పొర్ల వేణుగోపాల్ చేతులు మీదుగా కవి,రచయిత దేవులపల్లి రమేశ్ ను అక్షర కణిక పురస్కారంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రచయిత దేవులపల్లి రమేశ్, మాట్లాడుతూ. తన సేవలను గుర్తించి అక్షర కణిక పురస్కారం ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం మనందరి మీద ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కణిక సభ్యులు, సత్యనీలిమ, వరలక్ష్మి, సుధా కొలచన,గిరిజ రాణి, సాయి స్రవంతి జాదవ్, కృష్ణకుమారి, భరద్వారాజ్, కవులు కళాకారులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల తర్వాత
# గిరిజన సలహా మండలి సమావేశం ఏర్పాటు చేస్తున్నాం

## ■ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 28:** గత ప్రభుత్వం గిరిజన సలహా మండలి సమావేశాన్నీ పూర్తిగా విస్మరిస్తున్నాం ఎస్టీల కష్టాసుఖాలు చర్చించడానికి ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నాం గత ప్రభుత్వం వల్ల గిరిజనుల సంక్షేమ విషయంలో ఎన్నో లోపాలు ఉన్నాయి. ఆ ను సరిదిద్దుతాం మీ సలహాలు సూచనలు ఇవ్వండి గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ముఖ్యమంత్రి కి మీ సలహాలు సూచనలను నివేదించి న్యాయం చేస్తాం గిరిజనుల బడ్జెట్ నిధులు వారికే ఖర్చు చేయాలి గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కోసం చేసే పనులకు బిల్లులను సకాలంలో చెల్లిస్తాం బిల్లుల చెల్లింపుల విషయంలో గత ప్రభుత్వ తప్పిదాలను ఎట్టి పరిస్థితుల్లో పునరావృతం కానివ్వము గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం మీద అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి గతంలో మాదిరిగా నిధులను పక్కదారి పట్టించవద్దు పనులు చేపట్టడానికి కాంట్రాక్టులు రావడంలేదని ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర ప్రాంతాలకు



తరలించవద్దు

# తెలంగాణ ముద్దుబిడ్డ, అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి

## ■ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 28:** తెలంగాణ ముద్దుబిడ్డ, అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆయన సమాధిపై పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఎంపీ, రాజ్యసభ సభ్యులుగా ఎన్నో సేవలు అందించారని హైదరాబాద్ మెట్రో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఎంతో కృషి చేశారని అలాగే కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలకు వేలకోట్ల రూపాయలు అందించారని మంత్రి అన్నారు. రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎమ్మార్పీఎస్ జాతీయ



అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రాష్ట్ర మంత్రులు ప్రజాప్రతినిధులు పాల్గొని జయపాల్ రెడ్డి విగ్రహానికి పుష్పాల వేసి ఘనంగా నివాళులర్పించారు









# అధికారులతో కార్పొరేటర్ రావుల శేషగిరి కలిసి పాదయాత్ర



**కుత్బుల్లాపూర్ - జూలై 28:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో మహాదేవపురం ఫేస్ 2 లో డ్రైనేజ్ సమస్యలపై అధికారి రోహిణి మేడం తో చర్చిస్తున్న బిజెపి నాయకులు



గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ మహేందర్ రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ పద్మావతి వీరయ్య భాను ప్రసాద్ పార్థ సారధి తదితర నాయకులు పాల్గొన్నారు

# మచ్చ బొల్లారంలోని బాలాజీ రాధాకృష్ణ దేవాలయ భూముల లీజు రద్దు చేయాలి

### మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ నాయకుడు డోలి రమేష్





**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, జూలై 28:** మచ్చ బొల్లారంలోని బాలాజీ రాధాకృష్ణ దేవాలయం భూముల లీజు అగ్రిమెంటును రద్దు చేయాలని కొన్ని రోజులుగా మచ్చ బొల్లారం ప్రజల కోరిక మేరకు ఎండోమెంట్ అధికారులను కలవడం జరిగిందని మచ్చ బొల్లారం బి ఆర్ ఎస్ నాయకులు డోలి రమేష్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహాయ సహకారంతో ఎండోమెంట్ కమిషనర్ ఐఏఎస్ అధికారి వెంకటరావు ఎండోమెంట్ ఇతర అధికారులను కలిసి సమస్యను వివరించామని డోలి రమేష్ చెప్పారు .ఈ సందర్భంగా అధికారులు సానుకూలంగా స్పందించి రద్దు చేసే ప్రయత్నం చేస్తానని తెలియపరిచారు. ఇప్పటివరకు ఉన్న ప్రశాంతత వాతావరణం కలుషితమవుతుందని ఎలాగైనా రద్దుచేసి మచ్చ బొల్లారం మార్కెట్ ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ధూళి రమేష్ సురేందర్ రెడ్డి డప్పు రాజు శోభన్ బాబు నల్ల సురేష్ రేవంత్ రెడ్డి భాస్కర్ గౌడ్ శంకర్ రెడ్డి కాంతి దాస్ తుల్జా దేవి లక్ష్మి ప్రభావతి మొదలగు వారు పాల్గొన్నారు

# అల్వాల్ యూత్ అసోసియేషన్ పేరిట ఉన్న స్థలానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అనుమతించండి


### ప్రజావాణిలో అల్వాల్ డిప్యూటీ కమిషనర్ కోరిన ప్రతినిధులు

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై, 28:** ఆల్వాల్ సర్కిల్లో జిహెచ్ఎంసి కార్యాలయం ప్రజావాణిలో యూత్ అసోసియేషన్ అల్వాల్ పేరిట ఉన్న భూమి కి కాంపౌండ్ వాల్ నిర్మించుటకు అనుమతి ఇవ్వాలని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని అభ్యర్థించారు. అప్పటి మినిస్టర్ పి జనార్దన్ రెడ్డి, రెవెన్యూ అధికారులు పరిశీలించిన తర్వాతనే 1982లో యూత్ అసోసియేషన్ కు కేటాయించారు. అట్టి భూమిని ప్రజా వినియోగానికి ఉపయోగపడే విధంగా కాంపౌండ్ వాల్ నిర్మించుటకు అనుమతి ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ అశోక్ కుమార్, సిబి సూర్య ప్రకాష్, మాధవ్ ,సిబి రవి ,లక్ష్మణ్, సురేష్, రవి ,శివకుమార్ పాల్గొన్నారు.




# జయపాల్ రెడ్డి వర్ధంతి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 28:** ఉత్తమ పార్లమెంటేరియన్, మాజీ కేంద్రమంత్రి, సూదిని జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. రాష్ట్ర, దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి ఒక ఉన్నత శిఖరం, ప్రజాస్వామ్యం, రాజకీయాల పట్ల లోతైన అవగాహన ఉన్న వ్యక్తి జైపాల్ రెడ్డి అని అన్నారు. ప్రతి అంశంపై అద్భుతమైన వాగ్ధాటి, చతురత ఆయన సొంతమన్నారు. విద్యార్థి నాయకుడిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్రమంత్రిగా అనునిత్యం ప్రజల కోసమే పని చేశారు. తెలంగాణ రాష్ట్ర సాకారంలో జైపాల్ రెడ్డి పోషించిన పాత్ర ప్రజలెప్పుడూ మరిచిపోలేరని గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లో ఎప్పుడూ విలువల విషయంలో రాజీ పడలేదని, నిష్కళంక నేతగా, విలువలకు ప్రతీకగా జైపాల్ రెడ్డి నిలిచారన్నారు. దక్షిణాది నుంచి తొలిసారి ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారం అందుకున్న నేతగా జైపాల్ రెడ్డి ఘనత సాధించారన్నారు. వారి ఆశయాలను, ఆకాంక్షలను ముందుకు తీసుకుపోవడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. స్వర్గీయ ఎస్



జైపాల్ రెడ్డి ఆరో వర్ధంతి సందర్భంగా మండల చైర్మన్ ఉపేందర్రెడ్డి రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి ఘనంగా నివాళులర్పించారు













# ఖరీఫ్‌నకు పుష్కలంగా విద్యుత్ - నవీన్ మిట్టల్

- ఈ జులై నెలలో రికార్డు స్థాయిలో నమోదవుతున్న డిమాండ్
- గతేడాదితో పోల్చుకుంటే 14.05 శాతం పెరిగిన పీక్ డిమాండ్
- నిరంతర విద్యుత్ సరఫరాకు అప్రమత్తంగా వుండండి
- వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యుత్ అధికారులను ఆదేశించిన ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్

**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూలై 28:** గతేడాదితో పోల్చుకుంటే ఈ వర్షా కాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నదని, రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశమున్నందున విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ అధికారులతో చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నవీన్ మిట్టల్ ఐఏఎస్ మాట్లాడుతూ, ముఖ్య మంత్రి ఉప ముఖ్య మంత్రి విద్యుత్ శాఖ కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యుత్ సరఫరా పై నిరంతర పర్యవేక్షణ గావిస్తున్నారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరం లో పారిశ్రామిక, వాణిజ్య రంగాలతో పాటు గృహ రంగంలో కూడా భారీ వినియోగం నమోదవుతుంది. దీనికి తోడు, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండటంతో లక్షలాది మోటర్లు నిరంతరం నడుస్తున్నాయి. ఫలితంగా వర్షాల సీజన్ లో కూడా భారీగా డిమాండ్ నమోదవుతున్నది. గతేడాది (2024) జులై 31 న 13541 మెగావాట్లుగా నమోదయిన గరిష్ట






డిమాండ్ ఈ ఏడాది జులై 16న 14.05 శాతం పెరుగుదలతో 15443 మెగావాట్లుగా నమోదయ్యిందన్నారు. పుష్కలంగా వర్షాలు పడుతుండటంతో నీటి లభ్యత బాగా పెరిగింది. వరి నాట్లు జోరందుకోవడంతో రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో సీఎండీ స్థాయి నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అప్రమత్తంగా వుంటూ ఎలాంటి అవాంతరాలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ వర్షాల సీజన్ లో అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వుంటూ, వర్షాలు కురిసేటప్పుడు తప్పనిసరిగా తమ కార్యాలయాల్లో అందుబాటులో వుంటూ సరఫరా పర్యవేక్షించాలని నవీన్ మిట్టల్ ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డైరెక్టర్లు డా. నర్సింహులు, శ్రీ చక్రపాణి, శ్రీ కృష్ణా రెడ్డి, చీఫ్ ఇంజినీర్లు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# నేడు సాగర్ నీటి విడుదల

## హాజరు కానున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు, హుజూర్‌నగర్, నకిరేకల్, భోనగిరి, యాదాద్రి నియోజకవర్గాలలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 28:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంగళవారం రోజున మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు పర్యటించనున్నారు మంగళవారం ఉదయం రాష్ట్ర రాజధాని నుండి నేరుగా నాగార్జునసాగర్ కు చేరుకోనున్న మంత్రుల బృందం సాగర్ ఎడమ కాలువ ఆయాకట్టుకు నీటిని విడుదల చేస్తారు. అటు నుండి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ కు చేరుకుని అక్కడ లబ్ధిదారులకు తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు అదే విదంగా నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కట్టంగూర్ మండల కేంద్రంలో, భోనగిరి నియోజకవర్గ పరిధిలోని భూదాన్ పోచంపల్లి

# చిల్కానగర్‌లో ఫలహారం బండి ఊరేగింపునకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** బోనాలను పురస్కరించుకొని చిల్కానగర్ లో ఉర్సు పెంటయ్య ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు లో పాల్గొన్న రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఈకార్యక్రమంలో కొంపల్లి బాలరాజ్,ఆగం రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ,నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్,మంచాల రఘు,అంజయ్య,అమర్ ,సత్యం,కిరణ్,రాధా కృష,తదితరులు పాల్గొన్నారు,

# అమెరికాలో గుండెపోటుతో నిజామాబాద్ జిల్లా వాసి మృతి



**నిజామాబాద్-నవభూమి:** అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడిన నిజామాబాద్ జిల్లా వాసి గుండెపోటుకు గురై మృతి చెందారు. వారాంతపు సెలవులను ఆస్వాదించేందుకు బోటింగ్‌కు వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. నిజామా బాద్ జిల్లా కోటగిరి మండలం ఎత్తొండ గ్రామానికి చెందిన వడ్లమూడి రాధాకృష్ణ, సరస్వతి దంపతుల కుమారుడు హరికృష్ణ (49).. ఆయన 25 ఏళ్ల క్రితమే అమెరికాకు వెళి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడ్డారు. ప్రస్తుతం వర్జినియాలో అంటూ అక్కడే పనిచేస్తున్నారు.

ఆయనకు భార్య శిల్ప, యుక్త, సరయు అనే ఇద్దరు ఆడ పిల్లలున్నారు. అయితే శనివారం తన స్నేహితుడి కుటుంబంతో కలిసి అక్కడి ఓ నదిలో బోటింగ్‌కు వెళ్లారు. ఈ నేపథ్యంలోనే హరికృష్ణ ఒక్కసారిగా గుండెపోటుకు గురై నదిలో పడిపోయారు. స్నేహితుడి కూతురు నదిలో దూకి హరికృష్ణను ఒడ్డుకు చేర్చి సీపీఆర్ చేసినా ఫలితం లేకుండా పోయింది.

# జైపాల్‌రెడ్డి గొప్ప దార్శనికుడు

- జైపాల్ పోరాటం, వ్యక్తిత్వం స్ఫూర్తి దాయకం
- ఘనంగా స్వర్గీయ ఎస్ జైపాల్ రెడ్డి 6 వ వర్ధంతి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 28:** జైపాల్ రెడ్డి మెమోరియల్ వద్ద నివాళులు అర్పించిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, ఇతర ప్రముఖులు. లి జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన నేతలు. తెలంగాణ ముద్దుబిడ్డ, విలువల విఖ్యాతకుడు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్ స్మృతి స్థలంలో ఎస్ జైపాల్ రెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన మెమోరియల్ వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అలాగే అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గణనీయమైన సేవలందించారని, ముఖ్యంగా యువతరానికి ఆయన ఆదర్శమని అన్నారు. విద్యార్థి దశ నుండి ఒక లీదర్ గా, కేంద్ర మంత్రిగా అందించిన మహనీయ సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్మృతి స్థల్ లో పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఎంపీ, రాజ్యసభ సభ్యులుగా ఎన్నో సేవలు అందించారని హైదరాబాద్ మెట్రో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఎంతో కృషి చేశారని అలాగే కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో వివిధ అభివృద్ధి పనులకు పదివేల కోట్ల రూపాయలు అలాగే నల్గొండ జిల్లాకు 400 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. విశిష్ట సేవలు అందించిన వ్యక్తిగా జైపాల్ రెడ్డి ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అందించాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం అని, తెలంగాణ రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. స్టూడెంట్ లీడర్ గా, కేంద్ర మంత్రిగా అటు దేశానికి ఇటు తెలంగాణకు ఎన్నో విలువైన సేవలు అందించారని విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వార ని, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకోవటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. రాజకీయాల్లో మచ్చలేని మనిషిగా ఎదిగారని నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. స్వర్గీయ జైపాల్ రెడ్డి కుటుంబాన్ని శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పరామర్శించారు.

స్మృతి స్థల్ లో మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి ఘాట్ నందు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి,

ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ మంత్రులు సంబాని చంద్రశేఖర్, మాజీ ఎంపీలు హనుమంతరావు, రవీంద్ర నాయక్, మధు యాష్కీ గౌడ్,ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, స్వర్గీయ జయపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, పుర ప్రముఖులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు.









# పత్తి రైతులకు పెండింగ్ బిల్లు చెల్లించాలి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 28 :** జోగులంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్స్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షాసమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల జిల్లా రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు చెల్లింపులు చేయలేదని స్థానిక ఎంఎల్ఎ కృష్ణామోహన్‌రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర పర్యాటక, ప్రొబిషన్, ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎంఎల్ఎ కృష్ణామోహన్‌రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి స్థంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ సంచాలకులు డాక్టర్ గోపిలు పలు సీడ్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో సమావేశమ య్యారు. గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, దేశానికి తలమానికమని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెలరోజుల్లోగా ఉన్న బకాయిలను రైతులకు చెల్లించి వారిని ఆదుకోవాలని కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులు, వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాలని బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు.

వేల కోట్ల రూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రైతులకు లాభం, సౌకర్యం, సంక్షేమం మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర సీడ్స్‌మెన్ అసోసియేషన్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రవీణ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో స్క్రాప్ గ్యాస్ కట్టర్ పేలుడు ఘటనలో ఒకరి మృతి: మరొకరు గాయాలు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 28:** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం జరిగిన దారుణ ఘటనలో ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక సుభాష్‌నగర్ లేబర్ కాలనీలో స్క్రాప్‌ను గ్యాస్ కట్టర్‌తో డిస్మాంటిల్ చేస్తుండగా అకస్మాత్తుగా పేలుడు చోటుచేసుకుంది. ఈ పేలుడులో మొహమ్మద్ మొబిన్ (వయసు 34) అనే కార్మికుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మరొకరు జమీల్ అహ్మద్ (వయసు 27) గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిద్దరూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సిద్ధార్థ్‌నగర్‌కు చెందినవారు. మృతుడు మొబిన్ సుభాష్‌నగర్‌లో కార్మికుడిగా పని చేస్తున్నాడు. గాయపడిన జమీల్ గ్యాస్ కట్టర్ వృత్తి చేస్తున్నాడు. కాగా పేలుడుకు గల కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కేసును డీఐ వెంకటేష్ దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీంతో సాక్ష్యాలను సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని మరింత దర్యాప్తు చేస్తున్నారు.

# కర్క నాగరాజును అభినందించిన బండి రమేష్

### సామాజిక సేవలో బ్రాండ్ ఆఫ్ ఇండియా అవార్డు పొందిన నేపథ్యంలో శుభాకాంక్షలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 28:** సామాజిక సేవలో అందించిన సేవలకు గుర్తింపుగా అనెలిప్ గ్రూప్ నిర్వహించిన బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025 అవార్డును కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్‌కు చెందిన పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, కార్మిక నాయకుడు కర్క నాగరాజు అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. నాయకత్వ లక్షణాలు కలిగి, ప్రజల పట్ల సేవాభావంతో పని చేస్తున్న కర్క నాగరాజుకు ఈ అవార్డు రావడం హర్షకరం. మా నియోజకవర్గం నుంచి ఈ తరహా గౌరవం రావడం గర్వంగా ఉందన్నారు. పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. కర్క నాగరాజు చేసిన సేవలకు తగిన గుర్తింపు ఈ అవార్డుతో వచ్చినట్టు పేర్కొన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా మరిన్ని పురస్కారాలు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు కర్క పెంటయ్య, మునిసిపల్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మచ్చు బొల్లారం డివిజన్ సమస్యల పరిష్కరించాలని

## కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 28:** మచ్చ బొల్లారం డివిజన్ లో సమస్యలు పరిష్కరించాలని జోనల్ కమిషనర్ ఐఏఎస్ అధికారి అపూర్వ చౌహాన్ ను కలిసి కోరినట్లు మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్చెప్పారు. సోమవారం మా డివిజన్‌కు సంబంధించిన అనేక ముఖ్యమైన పౌర సమస్యల గురించి చర్చించాను. సమావేశంలో, అంతర్గత రోడ్ల మంజూరు, ఓపెన్ డ్రెయిన్లు, పార్కులకు కంచె వేయడం మరియు ముఖ్యంగా వర్షాకాలంలో నివాసితులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించే నీటి ఎద్దడిని తొలగించడం గురించి అభ్యర్థించాను. కీలక ప్రాంతాలలో దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా నేను అభ్యర్థించాను. అధికారిక విజ్ఞప్తిని సమర్పించబడం జరిగిందని రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు. తన విజ్ఞప్తికి కూకట్పల్లి జోనల్ కమిషనర్ ఐఏఎస్ అధికారి అపూర్వ చౌహాన్ సానుకూలం గా స్పందించారు, హైలైట్ చేసిన సమస్యలను తగిన ఆంక్షలతో వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు ఓపెన్ నాల సమస్య పరిష్కరించండి అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కోరిన కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ఓపెన్ నాలా అడ్డంకుల సమస్య గురించి చర్చించడానికి అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ని కూడా కలిసి కోరినట్లు రాజు జితేంద్రనాథ్ చెప్పారు . డివిజన్ పరిధిలో భారీ వర్షాల కారణంగా చాలా నాలాలు పొంగిపొర్లుతున్నాయి. లేదా పూర్తిగా నిండిపోయాయి, ఫలితంగా డ్రెయిన్ నీరు రోడ్లపైకి చిందింది, ఇది భద్రతా ప్రమాదాలను కలిగిస్తుంది. రైల్వే ప్రాంతాల నుండి చెట్ల నరికివేతలు నాలాలలో పడిపోయాయని, నీటి స్వేచ్ఛా ప్రవాహాన్ని అడ్డుకుంటున్నాయని మరియు డ్రైనేజీ సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయని ఎత్తి చూపారు. వర్షాకాలం దృష్ట్యా, మరింత నీటి స్తబ్దత మరియు ప్రజల ఇబ్బందులను నివారించడానికి నాలా శుభ్రపరచడం మరియు వ్యర్థాల తొలగింపు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కోరినట్లు చెప్పారు

# జెనివిస్ రెమిడీస్ 'జెనరిక్ మెడిసన్'కు

## బ్రాండ్ అంబాసిడర్‌గా సినీహీరో సుమన్

- నగరంలో యూసఫ్‌గూడ వేదికగా మొట్టమొదటి జెనివిస్ రెమిడీస్ జెనరిక్ స్టోర్ ప్రారంభం
- ప్రజలకు అందుబాటులో తక్కువ ధరకే మెడిసిన్
- సినీ, టీవీ టెక్నీషియన్లకు మరిన్ని రాయితీలు




**హైదరాబాద్ జులై28 ( నవభూమి ):** ప్రధాని మోడీ నాయకత్వంలో ప్రజలకు తక్కువ ధరలకు మెరుగైన ఔషధాలను అందించేందుకు జెనరిక్ మెడిసిన్లు అమూల్యమైన అవకాశంగా నిలుస్తున్నాయి. , అలాగే సామాన్యులకు అందుబాటులో ఉండేలా వారికి అనువైన ధరలకే దొరకడం శుభ సూచికమని సీనియర్ నటుడు సుమన్ తెలిపారు. తక్కువ ధరలో నాణ్యమైన ఔషధాలు అందించేందుకు జెనరిక్ మెడిసిన్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని అభిప్రాయపడి, తాను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నందుకు గర్వంగా ఉందని అన్నారు సినీ నటుడు సుమన్.జెనివిస్ రెమిడీస్ స్టోర్‌ను యూసఫ్‌గూడలో ఘనంగా ప్రారంభించారు.

ఈ జెనివిస్ రెమిడీస్ మెడికల్ స్టోర్ హైదరాబాద్‌తో పాటు తెలంగాణాలో మొట్టమొదటి బ్రాంచ్ కావడం గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ, "ప్రధాని మోదీ గారి ఆరోగ్య ప్రణాళికల ప్రకారం ప్రజలందరికీ నాణ్యమైన మెడిసిన్‌ను తక్కువ ధరల్లో అందించాలన్న సంకల్పంతో ఈ జెనరిక్ మెడిసిన్ స్టోర్‌లు ప్రారంభమవుతున్నాయి. ముఖ్యంగా మధ్య తరగతి, నిరుపేదలకు ఇవి ఎంతో ఉపయుక్తంగా మారతాయి. వారు ఆరోగ్య భారం నుండి బయటపడే అవకాశం ఉంటుంది," అని తెలిపారు.తన ప్రత్యేక అభ్యర్ధన మేరకు, సినీ పరిశ్రమలో పనిచేసే టెక్నీషియన్లు, టీ.వీ రంగ కార్మికులకు అదనపు రాయితీలు కల్పించనున్నట్లు వెల్లడించారు.ఇలాంటి ప్రజాసేవాధారిత బ్రాంచ్‌లను హైదరాబాద్‌తో పాటు తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్‌లో కలిపి మొత్తం వెయ్యి బ్రాంచ్‌లు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని, ప్రజల ఆరోగ్య సంరక్షణ అందరికీ అందుబాటులో ఉండేలా చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలంగాణా ఏపీ స్టేట్ హెడ్ మహేష్ సిల్వేరి తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ మొదటి చైర్మన్ బి.ఎస్.రాములు, నిర్వాహకులు మహేష్ సిల్వేరి, వివేకుమార్, సంతోష్ షెడ్జితో పాటుగా శ్రీకాంత్ వద్నాలా, వంశీ తిలక్, డాక్టర్ పి.పాండురంగయ్య, సిహెచ్ సురేష్, డాక్టర్ సిహెచ్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 28:** బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని మరోసారి తేలిపోయిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.కామారెడ్డి బహిరంగ సభలో స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా,ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని,ఎన్నికల మేనిఫెస్టోలో 432 హామీలిచ్చి బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీల ఓట్లతో కాంగ్రెస్ అధికారం చేపట్టిందన్నారు.ఎన్నికల సమయంలో అలవికాని హామీలిచ్చి,తీరా అధికారం చేపట్టాక అమలు చేయడం ఇష్టం లేక "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతున్నదని అధికారపక్షంపై ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో మండిపడ్డారు.ప్రజలకిచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలలో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని, ఇందుకోసం తమ పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు.రిజర్వేషన్ల అమలునకు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధాని నరేంద్ర మోడీని కలిసి మరింత వత్తిడి పెంచి పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టించి ఆమోదింపజేయాలని, ఇందుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

# బంగారు పోచమ్మ ఆలయంలో పూజలు





**కుత్బుల్లాపూర్ - జూలై 28:(నవభూమి ప్రతినిధి,)** గండి మైసమ్మ వివేక్ నంద్ నగర్ లో బంగారు పోచమ్మ ఆలయంలో ఆలయ వ్యవస్థాపకులు బుచ్చన్న ఆద్వర్యంలో ఓడి, బియ్యం , భక్తులకు బోజనాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మహేందర్, పందిళ్ల శ్రీకాంత్, ప్రసాద్ నాగబాబు తో పాటు, భక్తులు పాల్గొన్నారు

# సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి: యుఎస్ఎఫ్ఐ




**కుత్బుల్లాపూర్ - జూలై 28:(నవభూమి ప్రతినిధి)** సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన పౌష్టికాహారమైన భోజనాన్ని అందించాలి యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ రా ష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లకు ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని యు ఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో దుండిగల్ లోని సంక్షేమ హాస్టల్ ని సందర్శించడం జరిగింది. హాస్టల్ ముందు విద్యార్థులతో నిరసన చేపట్టడం జరిగింది అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టలకు ప్రత్యేకమైన నిధులను కేటాయించి వాటి అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడాలని అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలాన్ని వెంటనే పరిష్కరించాలని అన్నారు. సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులకు పౌష్టికాహారమైన భోజనాన్ని అందించాలి. పేద విద్యార్థులకు విద్యతోపాటు వసతి ఆహారం అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలాలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్న క్షేత్రస్థాయిలో

# డెలివరీ బాయ్‌పై దాడి కేసులో ముగ్గురు నిందితులకు రిమాండ్

**కుత్బుల్లాపూర్ - జూలై 28:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ రోడ్డులో ఈ నెల 7వ తేదీన సాయంత్రం ఎం.శ్రీకాంత్ అనే డెలివరీ బాయ్ తన డ్యూటీ ముగించుకుని ఇంటికి వస్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు వాళ్ళు బైక్ పై కట్స్ కొడుతుండగా ఎందుకు కట్స్ కొడుతున్నారు అని ప్రశ్నించి. బైక్ హారన్ కొట్టినందుకు శ్రీకాంత్ అనే వ్యక్తి పై ముగ్గురు యువకులు తీవ్రంగా దాడి చేసి గాయపర్చిన కేసులో జగద్గిరిగుట్ట పోలీసులు నిందితులను రిమాండ్ చేశారు. జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ నర్సింహా తెలిపిన వివరాల ప్రకారం.జగద్గిరిగుట్ట రిక్షా పుల్లర్స్ కాలానికి చెందిన అనిమల దీపక్, శ్రీనివాస్ నగర్ కు చెందిన కడం వసంత్, గుట్ట ఎన్టీఆర్ నగర్ కు చెందిన ఈ. అర్జున్ గౌడ్ అనే ముగ్గురి నిందితులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లుగా తెలిపారు.

# కల్తీ కల్లు కారణంగా మృతి చెందిన మహిళ

■ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 28:** శేరిలింగంపల్లి నియోజకవర్గం 124వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో చోటు చేసుకున్న విషాద సంఘటన ప్రజలను కలిచివేసింది. ఇటీవల కల్తీ కల్లు తాగిన ఉత్కర్ లక్ష్మి (వయసు 49) అనే మహిళ తీవ్ర అస్వస్థతకు గురై ఈఎస్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందారు. అక్కడి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన ఆమెకు నిన్న అకస్మాత్తుగా ఫిడ్స్ రావడంతో ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు మృతురాలి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన సతీష్ రావు, వారి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్తీ కల్లు వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. బాధితులకు ప్రభుత్వం సహాయపడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఖాజా, రాములు గౌడ్, రాజు, స్వామి, కృష్ణ పాల్గొన్నారు.

# నేషనల్ వుమన్ రైట్స్ కమిషన్ రెండు రోజు విచారణ










**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 28 :** నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సి) ఈ రోజు రెండు రోజుల బహిరంగ విచారణ హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూలై 28: శిబిరాన్ని హైదరాబాద్‌లోని డాక్టర్ ఎంసిఆర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్స్టిట్యూట్‌లో కూర్చుని తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఫిర్యాదులు మరియు కేసులను పరిగణనలోకి తీసుకుంది. ఈ కార్యకలాపాలు మనోవేదనలను వేగంగా పరిష్కరించడం ప్రజా అధికారుల జవాబుదారీతనం. ఈ విచారణలను రెండు డివిజన్ బెంచీలు జరిగాయి. డివిజన్ బెంచ్ - నాకు నా అధ్యక్షుడైన జస్టిస్ వి. రామసుబ్రమణియన్, ఎన్‌హెచ్ఆర్‌సి చైర్‌పర్సన్. డివిజన్ బెంచ్ - జస్టిస్ బిడియాట్ రంజన్ సారంగి, సభ్యుడు తో నాయకత్వం వహిస్తున్నారు. విజయ భారతి సయాని. అదనంగా, గణనీయమైన ప్రజా ప్రాముఖ్యత కలిగిన ఎంచుకున్న కేసులను వినడానికి పూర్తి బెంచ్ ఏర్పాటు చేయబడింది, ఎక్కువగా కమిషన్ తీసుకున్న %ూఖూ% మోటు కేసుల జ్ఞానం ఉంది. వీటిలో కుల-ఆధారిత వివక్ష, సామాజిక బహిష్కరణ, కస్టోడియల్ పోలీసు మితిమీరినవి జీవన హక్కు, గౌరవం, స్వేచ్ఛ జీవనోపాధి యొక్క ఉల్లంఘనలకు సంబంధించిన అనేక విషయాలు ఉన్నాయి. రేపు, ఎన్‌హెచ్ఆర్‌సి సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. తరువాత వారు ఎన్జీఓలు మరియు పౌర సంఘాల సభ్యులతో సంభాషిస్తారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు చైర్‌పర్సన్, ఇతర సభ్యులను స్వాగతించారు. కమిషన్‌కు సహాయం చేయడానికి తెలంగాణ ప్రభుత్వానికి చెందిన సీనియర్ అధికారులు హాజరయ్యారు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (హోమ్) రవి గుప్తాతో సహాబీ శ్రీ మహేష్ భగవత్, అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌బీ శ్రీ విక్రమ్ సింగ్ మన్, అదనపు పోలీసు కమిషనర్, పౌర సంబంధాల శాఖసమాచార శాఖ స్పెషల్ కమిషనర్ .ప్రియాంక, జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు

# దేశంలో ఉగ్రవాదులను ఏరివేయాలి

■ ముగ్గురు పహల్గాం ఉగ్రవాదులు హతం



**కుత్బుల్లాపూర్ - జూలై 28:(నవభూమి ప్రతినిధి)** మోడీ ప్రభుత్వం తెరచిన మూడో కన్ను ఆపరేషన్ మహాదేవ్‌లో బస్మీ పటలమైన పహల్గం ఉగ్రవాదులు- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ కంటెస్టెంట్ ఎంఎల్ఏ ఏనుగు సుదర్శన్ రెడ్డి.భారత దేశ సార్వభౌమాధికారం దేశ ప్రజల ప్రాణాలపై దాడి చేస్తే ప్రతిస్పందన శివుడి మూడో కన్నుతో సమానమని ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారిని మట్టుబెట్టడమే నయా భారత్ విలక్షణత అని కొనియాడిన సుదర్శన్ రెడ్డిసోమవారం ఉదయం జమ్మూ కాశ్మీర్ లోని హర్వాన్ ప్రాంతంలో నక్కిన ముగ్గురు పహల్గాం ఉగ్రవాదులను భారత సైన్యంమట్టుపెట్టడం ఆనందదాయకమని ఆయన పత్రికా ప్రకటనలో తెలిపారు.గతంలో ప్రపంచంలోని పేరేనిగన్నా అమెరికా ట్విన్ టవర్ పైన ఉగ్రదాడులను నిర్వహించిన వారినిమట్టుపెట్టడానికిఅమెరికాలాంటి అగ్ర రాజ్యానికి దశాబ్దాల కాలం పట్టింది,కానీ నేటి భారత ప్రధాని మోడీ నేతృత్వంలో పహల్గాం దాడి జరిగిన రోజుల వ్యవధిలోనే ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా మట్టుపెట్టడం మట్టుబెట్టడ జరిగిందని,దానికి కొనసాగింపుగా నేడు ఆ ఉగ్రవాద దాడుల్లో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చడం జరిగిందని ఇది భారతీయ పౌరులుగా మనందరికీ వంద దీపావళులు వెయ్యి దసరాలతో సమానం అని ఆయన హర్షాన్ని వ్యక్తం చేశారు..

## రోడ్లకు మరమ్మతులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది



**మేడ్చల్-జూలై 28: (నవభూమి ప్రతినిధి)** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని వివిధ గ్రామా లలోని రోడ్లకు కమిషనర్ నిత్యానంద్ మరమ్మత్తులు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలతో పాటు ఇతర కారణాలతో రోడ్లపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అయితే విషయం గ్రహించిన మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ రోడ్లపై పడ్డ గోతులకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలు మున్సిపల్ కమిషనర్ నిత్యానందను అభినందించారు. ఈ మేరకు కమిషనర్ నిత్యానంద్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని గ్రామాలలో ఏ సమస్య వచ్చినా సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాలలోని సమస్యలను మా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని కమిషనర్ తెలిపారు.

## ఆగష్టు 13న జరుగబోయే చేయూత పెన్షన్ దారుల మహాగర్జన విజయవంతం చేయాలి



**కుత్బుల్లాపూర్ - జూలై 28: (నవభూమి ప్రతినిధి)** లూయిస్ బ్రెయిలీ భవన్ లో డిజేబుల్ అసోసియేషన్ వారితో ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం చేయూత పెన్షన్ దారుల ఆగస్టు 13న జరగబోయే చేయూత పెన్షన్దారుల మహా గర్జన విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా ఇన్చార్జి సూరి పాక వాసుదేవరావుమాదిగపిలుపునిచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్నటువంటి వృద్ధులు వితంతులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు హెచ్ఐవి బాధితులు బోదకాలు ఇబ్బంది పడుతున్న పెన్షన్ దారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినట్టు నాలుగు వేలు అలా7 గే 6000 పెన్షన్ ప్రభుత్వం ఏర్పాటైన కాడి నుంచి ఆగస్టు మొదటి వారంలోనే చెల్లించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ పార్టీ ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ జి అంజయ్య జి యాదయ్య యు అంజయ్య వీధి రామయ్య బిజెపి నాయకులు మహేష్ జి పెంటయ్య సంగీ మహేష్ మాదిగ కల్మూరి కురుమయ్య మట్ట నరసింహులు జి కురుమయ్య పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలోని బాత్రూంపై విరిగిపడిన భారీ చెట్టు: తప్పిన ప్రమాదం



**మేడ్చల్- - జూలై 28: (నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పూడూరు ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ని బాత్రూం పైన భారీ చెట్టు విరిగిపడింది. భారీ ఎత్తున వచ్చిన గాలికి పురాతనమైన చెట్టు విరిగి పాఠశాల బాత్రూం పైన పడింది. ఆ సమయంలో విద్యార్థులు ఎవరు బాత్రూంలో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఆ సమయంలో విద్యార్థులు పాఠశాల గదులలో ఉండడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ విషయంలోఆపాఠశాలప్రధానోపాధ్యాయులు భాస్కర్ మాట్లాడుతూ భారీ చెట్టు బాత్రూం పై పడటంతో పెను ప్రమాదం తప్పిందని, ఆ సమయంలో విద్యార్థులందరూ తరగతి గదిలో ఉండడం వల్లప్రమాదంతప్పిందన్నారు. అయితే బాత్రూం పై విరిగిపడ్డ చెట్లను మున్సిపల్ సిబ్బంది వెంటనే తొలగించాలని, విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కాకుండా చూడాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

# కల్తీ కల్లు బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిందం శ్రీకాంత్

- కార్పొరేటర్ నార్ని శ్రీనివాస్ ఇప్పటివరకు బాధితుల వద్దకు వెళ్లకపోవడం దారుణం





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 28:** ఇటీవల హైదర్‌నగర్ డివిజన్ పరిధిలో కల్తీ కల్లు సేవించడంతో 12 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ప్రజల్లో ఆందోళన నెలకొన్న విషయం తెలిసిందే. పది మందికి పైగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందులో బాధితురాలిగా ఉన్న అంగన్‌వాడీ ఆవుట్‌సోర్స్ ఆయా ప్రమీల ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ శనివారం గాంధీ ఆసుపత్రికి వెళ్లి బాధితురాలు ప్రమీలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమెను చికిత్స చేస్తున్న వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం పొందారు. క్రియాటిన్ స్థాయి అధికంగా ఉండటంతో కిమ్స్ నుంచి నిమ్స్‌కి, అక్కడి నుంచి గాంధీ ఆసుపత్రికి తరలించారని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ప్రమీల ఆరోగ్యం క్రమంగా మెరుగవుతోందని, త్వరలో పూర్తిగా కోలుకుంటారన్న నమ్మకం తమకుందని శ్రీకాంత్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాస్ ఇప్పటివరకు బాధితుల వద్దకు వెళ్లకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు, రాము, మహమ్మద్ రషీద్, విష్ణు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావ్‌నగర్‌లో యువకుడి ఆత్మహత్య

- ఆర్థిక వేధింపులే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ
- కూన శ్రీనివాస్ గౌడ్, అతని సిబ్బందిపై కేసు నమోదు
- వేధింపులకు గురిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుల డిమాండ్





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి,.జూలై 28:** వేధింపులు తట్టుకోలేక కూకట్ పల్లి వెంకట్రావ్‌నగర్‌లో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానిక రోడ్ నంబర్ 10 లో నివాసముండే అంకెణపల్లి కుమార్ (వయసు 28), స్థానికంగా ఉన్న సమ్మక్క సారక్క క్రషర్‌లో గత ఎనిమిదేళ్లుగా అకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. ఈ మేరకు కుమార్తె మౌనిక (భర్త కుమార్ భార్య) కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత పది రోజులుగా సంస్థ యజమాని కూన శ్రీనివాస్ గౌడ్, అతని సిబ్బంది కుమార్‌ను లక్షల రూపాయల నష్టానికి బాధ్యత వహించాలంటూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. జూలై 27న కూడా అతన్ని కార్యాలయానికి పిలిపించి, తల్లిదండ్రులు, భార్యను కూడా బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**ఫిర్యాదులో కీలకాంశాలు:**

జూలై 27న కుమార్‌ను కార్యాలయానికి పిలిపించి, అక్కడ అతని ఫోన్, కార్డు, ఐడీ కార్డులు తీసుకొని దాడి చేశారని పేర్కొన్నారు. వ్యక్తిగత సమాచారంతో కించపరిచేలా ప్రవర్తించారని తెలిపారు. బ్యాంక్ ఖాతాలో ఉన్న డబ్బును కూడా తమదేనని బెదిరించారని ఆరోపించారు. అదే రోజు రాత్రి 12:30 గంటల సమయంలో భార్యకు, స్నేహితులకు ఫోన్ చేసి తనపై జరిగిన వేధింపులు వివరించాడని చెప్పారు. చివరకు మానసికంగా నొప్పిని తట్టుకోలేక ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని పిర్యాదు చేశారు.

**పోలీసుల ప్రకటన:**

సమాచారం అందుకున్న కూకట్‌పల్లి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఫిర్యాదు మేరకు కూన శ్రీనివాస్ గౌడ్, అతని సిబ్బందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎస్సై రామకృష్ణ దర్యాప్తు చేపట్టారు. అన్ని కోణాల్లో విచారణ జరుగుతోందని పోలీసులు వెల్లడించారు. కాగా కుమార్‌ను వేధింపులకు గురిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిర్దోషుడైన వ్యక్తిని నష్టపరిచిన వారిని శిక్షించాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని దగ్గరకు రానివ్వకండి

**ఇల్లెందు జులై 28 నవభూమి ప్రతినిధి:** నేడు రాష్ట్ర యువతరాన్ని పట్టి పీడిస్తున్న మహమ్మారుల్లో గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలని, నేటి విద్యార్థి లోకం వాటిని తమ దగ్గరకు రానీయకుండా జాగ్రత్త వహించాలని ఇల్లెందు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, సిఐ తాటిపాముల సురేష్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేషు కుమార్ మూడో వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక సాహితీ డిగ్రీ కళాశాల ఆవరణలో ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ట్రస్మా ఆద్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ గురించి వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభానికి సిఐ సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను కనిపెంచి, అమితంగా ప్రేమించే తల్లి తండ్రులను బాధ పెట్టే పనులను విద్యార్థులు చేయవద్దని చెప్పారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా పెద్ద నేరం అవుతుందని అన్నారు. చెడుకు దూరంగా ఉండాలని, చెడు చూడొద్దు, చెడు మాట్లాడొద్దు, చెడు వినవద్దని జాతిపిత మహాత్మాగాంధీ అన్న మాటలను తూచా తప్పకుండా పాటించాలని విద్యార్థులను కోరారు. మంచి అంశాన్ని తీసుకుని వ్యాస రచన పోటీలను నిర్వహించిన ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను ఈ సందర్భంగా సిఐ సురేష్ అభినందించారు.

## సమస్యలను పరిష్కరిస్తా: కమిషనర్



**మేడ్చల్,- జూలై 28:(నవభూమి ప్రతినిధి)** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కండ్ల కోయ లో సోమవారం మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలను, ప్రాథమిక పాఠశాలను, బస్తీ దవాఖానను తనిఖీ చేసి సమస్యలను తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నీటి సమస్య ఉందని అక్కడి సిబ్బంది కమిషనర్ కు విన్నవించారు. వెంటనే స్పందించిన కమిషనర్ ఇక్కడ నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోడి. ఈ. దుర్గాప్రసాద్,మాజీ కౌన్సిలర్ సముద్రాల హంస కృష్ణ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల కృష్ణ గౌడ్,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీకల్లు బాధితులకు న్యాయం చేయాలి: అడిషనల్ కలెక్టర్ ఫిర్యాదు



**మేడ్చల్ - జూలై 28:(నవభూమి ప్రతినిధి)**,కల్తీ కల్లు తాగి మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ ఎం కూకట్పల్లి పార్టీ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజేందర్ రెడ్డి కి బాధిత కుటుంబాలతో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## ఉప్పల్ డివిజన్లో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** బోనాల ఉత్సవాలలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ డివిజన్లో లో శాంతినగర్ నల్ల పోచమ్మ దేవాలయం,అంబేద్కర్ యూత్ అసోసియేషన్ మాలబస్తీ,బొల్లామల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గోన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో డివిజన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కమిటి సభ్యులు పాల్గొన్నారు



# బీజేపీ, బీఆర్ఎస్‌లకు బండి రమేష్ కౌంటర్

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 28:** రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ మండిపడ్డారు. ఈ మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయం హేమ దుర్గ భవన్ నుంచి సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తమ పాలనలోని తప్పులను, తన చేతగానితనాన్ని ప్రస్తుత ప్రభుత్వంపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటుకు, పగుళ్లకు కాంగ్రెస్ నాయకులే కారణమంటూ కేటీఆర్ చేసిన విమర్శలను బండి రమేష్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వాన్ని నడుపుతూ కూడా మేడిగడ్డ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోకుండా, రెండేళ్ల తర్వాత ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై నెపం వేయాలని చూడటం నీ చేతగానితనానికి నిదర్శనం అని రమేష్ దుయ్యబట్టారు. మేడిగడ్డ విషయంలో కేటీఆర్ మతి ఉండే మాట్లాడుతున్నారా అంటూ ఆయన ప్రశ్నించారు.

**కేటీఆర్ వ్యాఖ్యలపై అభ్యంతరం:**

అదేవిధంగా, కేటీఆర్ ఇటీవల బీజేపీ నాయకుడు సీఎం రమేష్ వద్ద ఒక సామాజిక వర్గంపై అసభ్యకరమైన పదజాలంతో విమర్శించడాన్ని బండి రమేష్ తీవ్రంగా ఖండించారు. రాజకీయ అవసరాల కోసం వాడుకున్నన్నాళ్లు వాడుకొని, ఇప్పుడు ఆ సామాజిక వర్గాన్ని విమర్శించడాన్ని ఆయన తప్పుబట్టారు. బీసీల అభివృద్ధికి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటు ఆమోదం కోసం పంపించిందని బండి రమేష్ గుర్తు చేశారు. అయితే, ఈ విషయంలో ఎక్కడ కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందోనని భావించిన బీజేపీ నాయకులు బీసీ రిజర్వేషన్లపై కూడా విమర్శలకు దిగడం వారి అజ్ఞానానికి నిదర్శనమని ఆయన అన్నారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ సైతం తన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ముస్లింలకు లబ్ధి చేకూరుతుందని చెప్పడాన్ని ఆయన తిరస్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేయాలని చూస్తుందన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాటలను బండి రమేష్ ఖండించారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనీయదని, అదే జరిగితే దోషులపై కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రైతులందరికీ యూరియాను అందుబాటులో ఉంచుతుందని రమేష్ పేర్కొన్నారు.

# ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి నిధుల మంజూరు..!

### ■ సత్య నగర్,విజయపురి కాలనీలో చేపట్టనున్న పనులు

**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ డివిజన్‌కు నిధులు మంజూరు అయ్యాయి. ఉప్పల్ డివిజన్‌లోని సత్యానగర్,విజయపురి కాలనీలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ. 40 లక్షల నిధులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. ఈ నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. డివిజన్‌కు నిధులను మంజూరుకు సహకరించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులు. ఉప్పల్ డివిజన్‌లోని సత్యానగర్,విజయపురి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 40లక్షలు మంజూరు అయ్యాయి. సత్యానగర్ ,విజయపురి కాలనీలవాసులకు నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను రజిత పరమేశ్వర్‌రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో విజయపురి కాలనీ అధ్యక్షులు లింగ రెడ్డి గారు,ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,నత్తల మహేందర్ రెడ్డి,రాజీరెడ్డి,రాములు,నాగార్జున రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్



యాదవ్,గోవర్ధన్,మోహన్,ప్రవీణ్ కుమార్,మాధవ్ రెడ్డి,సుబ్బారావు,దివాకర్ రెడ్డి,మస్తాన్ రెడ్డి,నరేందర్ రెడ్డి,రాజు,నర్సీ రెడ్డి,భిక్షం రెడ్డి,రాజేందర్,మహేందర్ రెడ్డి,జితేందర్ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి పెసర్కాయల నర్సీ రెడ్డి ,సత్యనగర్ కాలనీ అధ్యక్షులు విజయ్ కుమార్,అశోక్ గుప్తా, కుశంగళ సతీష్,కాసజు సత్యనారాయణ,కరుణాకర్, కృష్ణ మోహన్,రజినీకాంత్, కృష్ణ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు,

# పెండింగ్లో వున్న జీతాలు వెంటనే చెల్లించాలి

### ■ ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం

**కుత్బుల్లాపూర్ - జూలై 28:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్మికులకు సమస్యల పై ఏఐటీయూసీ నిజాంపేట్ అధ్యక్షులు ఆశీ. యాదయ్య ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం.డీ షాభీర్ అలీ గారిని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమనికి ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ. ఉమా మహేష్ రావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో కార్మికులకు సరిఅయిన సమయంలో జీతాలు రావటం లేదు. కొంత నిజాంపేట్ మున్సిపల్ అధికారులకు, బ్యాంకు అధికారులకు సమన్వయ లోపం ఉంది. కనుక వెంటనే నిజాంపేట్ మున్సిపల్ కార్మికులు జీతాలు చెలించాలని, నిజాంపేట్ మున్సిపల్ లో పని చేసే పేద, ఇల్లు లేని వారికి డబుల్ బెదురూమ్



కేటాయించాలని, నిజాంపేట్ మున్సిపల్ కార్మికులకు సబ్బులు, నూనె డబ్బులు, గ్లోజులు, రెన్ కోట్లు ఇతర సామాన్లుతో కూడిన కిట్ అందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.స్వామి, వి.శ్రీనివాస్, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన సమస్యలు పరిష్కరించండి

**కొత్తగూడెం జూలై 28 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సోమవారం ప్రజావాణిలో సంబంధిత అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్‌లో కొన్ని ఫిర్యాదులు ఈ విధంగా ఉన్నాయి.**

టేకులపల్లి మండలానికి చెందిన వాంకుడోత్ అశోక్ తాను బిఎస్సి అగ్రికల్చర్ పూర్తి చేసి ఉన్నానని జిల్లాలోని ఏటీఎంఏ ( అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) నందు ఔట్సోర్సింగ్ పరిధిలో ఒక పోస్టుని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

# మల్లారెడ్డి యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ ఓరియంటేషన్ ప్రోగ్రాం

**మేడ్చల్ - జూలై 28:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మ గూడ లోని మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన మల్లారెడ్డి యూనివర్సిటీ స్కూల్ అఫ్ ఇంజనీరింగ్ ఒరియన్టేషన్ ప్రోగ్రాం 2025 కార్యక్రమంలో పాల్గోని నూతనంగా యూనివర్సిటీ అడ్మిషన్స్ తీసుకున్న విద్యార్థినివిద్యార్థులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.














# మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా పక్షపాతి
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ






**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 28:** మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్త్రీల పక్షపాతి అని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం, రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా క్రిస్టియన్ మహిళలకు కుట్టు మిషన్లను సోమవారం పంపిణీ చేశారు. మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డిలతో కలిసి 9 మంది లబ్దిదారులకు పీఏసీ చైర్మన్ గాంధీ అందచేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం, రేవంతన్న భరోసా పథకం కింద క్రిస్టియన్ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందచేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం గొప్ప అవకాశాన్ని కల్పించిందని, తమ స్వంత కాళ్ళపై నిలబడి కుటుంబ పోషణకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియచేశారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్త్రీ జాతి పక్షపాతి అని, గొప్ప మనసున్న నేత అని, మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నజియా బేగం, సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, శివ ముదిరాజ్, నరేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**కుత్బుల్లాపూర్ - జూలై 28బీ(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపల్ ఇందిరమ్మ ఇండ్ల కోమిటీ ఆధ్వర్యంలో  సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్ ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పేద మధ్య తరగతి ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నది ప్రజా పాలన ప్రభుత్వం ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి గారు ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహెూతర కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు ఎన్ఎఫ్సి నగర్, చందుపట్ల గూడా లో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ గారు, మాజీ ఎమ్మెల్యే మల్లీపెద్ది సుదీర్ రెడ్డి సహకారం తో శంకుస్థాపన చేశామని తెలిపారు... ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ వెంకటేష్ , మాజీ ఎంపీటీసీ రమేష్ , మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంజిరెడ్డి మాజీ కౌన్సిలర్ మల్లేష్ ,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ,వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి



ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాజీ వార్డ్ సభ్యులు వెంకట్ నారాయణ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి , ఎస్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ ,ఎస్ సెల్ ప్రధానకార్యదర్శ సునీల్ ,ఎన్ ఎస్ యుఐ సాయి చరణ్ ,వార్డ్ అధ్యక్షులు కిషన్ , చందు , ఇంద్రమ్మ కమిటీ సభ్యులు సత్తి రెడ్డి,భవాని , హీరాలల్ , నర్సింహా రెడ్డి ,బాబు ,లాజదురుస్ వివేక్ రెడ్డి , వార్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు,

# పంచాయతీలకు అడ్డగా మారిన మేడ్చల్ బస్ డిపో

- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

**మేడ్చల్- జూలై 28:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ బస్ డిపో విద్యార్థుల పంచాయతీలకు  అడ్డగా మారింది. సాయంత్రం 4 అయిందంటే చాలు గుంపులు గుంపులుగా విద్యార్థులు మేడ్చల్ బస్ స్టాండ్ కు చేరుకొని పంచాయితీలునిర్వహిస్తారు. మేడ్చల్ మండలం లోని వివిధ గ్రామాల నుండి విద్యను అభ్యసించడానికి మేడ్చల్ కు వస్తుంటారు. తిరిగి ఇంటికి వెళ్లేందుకు సాయంత్రం నాలుగు గంటలకు విద్యార్థులందరూ బస్ డిపోకు చేరుకుంటారు. కళాశాలలకు సంబంధించిన గొడవలు, లవర్స్ కోసం గొడవలు, వాటికి సంబంధించిన పంచాయితీలు మేడ్చల్ బస్ డిపో లోని ఖాళీ ప్రదేశంలో నే జరుగుతున్నాయి. మేడ్చల్ బస్ డిపో నుండి వివిధ ప్రాంతాలకు వందలాదిమంది ప్రయాణికులు రాకపోక సాగిస్తుంటారు. అయితే విద్యార్థుల గొడవల వల్ల ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీలు చేసుకునే సమయంలో ఒకరిపై ఒకరు అరుచుకోవడం వల్ల ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. బస్ డిపో ప్రాంగణంలో ఎలాంటి పంచాయతీలు చేసుకోవద్దని విద్యార్థులకు నచ్చచెప్పిన ఇదే పరిస్థితి లేదని ప్రతిరోజు



సాయంత్రం నాలుగు గంటలకు పోలీస్ పెట్రోలింగ్ చేయాలని ఆర్టీసీ అధికారులు పోలీసులను కోరుతున్నారు. విద్యార్థుల గొడవల వల్ల మేడ్చల్ బస్ డిపో ప్రాంగణంలో జరగరానిది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆర్టీసీ అధికారులు ఆందోళన చెందుతున్నారు. ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో పోలీసులు టికెటింగ్ చేపడితే పరిస్థితి అదుపులోకి వస్తుందని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. ఈ విషయంలో విద్యార్థి తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ఒక కనీసం ఉంచాలని, గొడవలకు తమ పిల్లలను దూరంగా ఉంచాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు

## మీర్పేట్,హెచ్‌బీ కాలనీ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** బోనాల ఉత్సవాలలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్,హెచ్ బీ కాలనీలో ఉమా మహేశ్వర్ రావు చిన్న ఆధ్వర్యంలో జరిగిన ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గోన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంజయ్య,శ్రీనివాస్ ముదిరాజ్,నెమలి అనిల్,అనిల్ గుప్తా,జెమిని,మల్లేష్,ఉదయ్ కిరణ్,రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



**కుత్బుల్లాపూర్ - జూలై 28:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. కుత్బుల్లాపూర్ - గాజుల రామరం సర్కిల్ డిప్యూటి కమీషనర్ నర్సింహ, మల్లారెడ్డి ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని షాపూర్ నగర్ నుంచి పైపులైను రోడ్డు లో మాధురీ భార్ ప్రక్కన అనుమతులు లేకుండా వెలిసిన షేడ్డలపై చర్యలు తీసుకోవాలి ఫిర్యాదు చేశారు.వివిధ సమస్యల పై ఫిర్యాదు చేశారు. గాజులు రామాపురం సర్కిల్ గాజు లరామరం నుంచి రాంకీ వేళ్ళే రోడ్డు లో అనుమతులు లేకుండా సెల్లార్లపై చర్యలు తీసుకోవాలి ఫిర్యాదు చేశారు.చింతల్ భగత్ సింగచనగర్ సర్వే నెంబర్ 155లో వెలిసిన అక్రమ నిర్మాణాలను తొలగించి భూమి రక్షించాలని కాలనీవాసులు ఫిర్యాదు చేయగా, హెచ్ ఎఎల్ కాలనీ ఇందిరానగర్ అనుమతులు లేకుండా,సెట్ బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న భవనంపై చర్యలు తీసుకోవాలి ఫిర్యాదు చేశారు.జగద్గిగుట్ట సబ్ స్టేషన్ వద్ద డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాట్లు చేయోద్దని ఫిర్యాదు చేశాయి . వివిధ సమస్య లపై ఫిర్యాదు చేశారు.

## బోనాల ఉత్సవాలో పాల్గొన్న పుప్పాల భాస్కర్

**కుత్బుల్లాపూర్ - జూలై 28:(నవభూమి ప్రతినిధి)** సూరారం డివిజన్ పరిధిలోని స్కందనగర్ లో శ్రావణ మాస బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయనికి దొడ్ల ఆంజనేయులు గారు మరియు వారి కమిటీ సభ్యుల ఆహ్వానానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముకుందా రావు తాటి రవి కుమార్ ,శ్రీను, అంజయ్య లక్మణ్, సుధాకర్ డేవిడ్ బస్తీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బీరప్పగడ్డలో శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ
## నూతన ఆలయానికి ముఖద్వారం ఏర్పాటు:కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ డివిజన్ లో బీరప్ప గడ్డలో నీ బొమ్మల బస్తిలో శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో ముఖ ద్వారం ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఎలక్షన్లో భాగంగా ఇచ్చిన హామీని నెరవేర్చుటకై అమ్మవారి ఆశీస్సులతో బొమ్మల బస్తీలోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయాన్ని పునర్నిర్మాణం చేయుట మహాభాగ్యం కలిగినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తూ ఈ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ముఖద్వారాన్ని పవిత్రమైన ముహూర్తంలో పూజా కార్యక్రమాలతో ఏర్పాటు చేయడం జరిగిందని కొని ఆడారు.శ్రీశ్రీశ్రీ నల్లపోచమాలయాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేస్తానని బస్తి వాసులకు ఎలక్షన్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని,అమ్మవారి ఆశీస్సులు బస్తీ వాసులందరూ పొందే విధంగా ఆలయ నిర్మాణం తొందరగా పూర్తి చేస్తానని కొనియాడారు.ఆగస్టు మాసంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో నూతన ఆలయా విగ్రహ ప్రతిష్ట మరియు ప్రారంభోత్సవం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు,ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ పుర ప్రముఖులు నిదానకవి



శ్రీరాములు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోకొండ జగన్,బింగి శ్రీనివాస్,బాలు, మార్క శీను గణేష్,బస్తీ వాసులు బొమ్మల జంగయ్య, సురేష్,అర్చకులు కన్నయ్య పంతులు బస్తి వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన
## ఎస్ఎఎస్ యూనికార్న్ మీడియా ల్యాబ్స్ లిమిటెడ్

- తాజాగా రూ. 1,020 కోట్ల సమీకరణ
- టెక్నాలజీ, క్లౌడ్ ఇన్‌ఫ్రాపై రూ. 667 కోట్ల పెట్టుబడుల కేటాయింపు
- 3.41 కోట్ల ఈక్విటీ షేర్ల ఓఎఫ్ఎస్

**హైదరాబాద్ 28 జూలై (నవభూమి):** సాఫ్ట్‌వేర్-యాజ్-ఎ-సర్వీస్ సేవలు అందించే అమాగీ మీడియా ల్యాబ్స్ లిమిటెడ్, తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)కి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ని (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. దీని ప్రకారం ఈ ఇష్యూ రూ. 1,020 కోట్ల పరిమాణంతో ఉండనుంది. తాజాగా షేర్లను జారీ చేయడంతో పాటు సెల్లింగ్ షేర్‌హోల్డర్లు 3,41,88,542 షేర్లను (3.41 కోట్ల షేర్లు) ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో విక్రయించే విధంగా ఈ ఐపీవో ఉంటుంది. తాజాగా షేర్ల జారీ ద్వారా సమీకరించిన నిధుల్లో రూ. 667 కోట్ల మొత్తాన్ని టెక్నాలజీ, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై పెట్టుబడులు పెట్టేందుకు, మిగతా మొత్తాన్ని ఇతరత్రా కొనుగోళ్లు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. సెల్లింగ్ షేర్‌హోల్డర్లలో పీఐ ఆపర్చూనిటీస్ ఫండ్ 1, పీఐ ఆపర్చూనిటీస్ ఫండ్ 2, నార్వెస్ట్ వెంచర్ పార్ట్‌నర్స్ 10 %-% మారిషస్, యాక్సెల్ ఇండియా 6 (మారిషస్), యాక్సెల్ గ్రోత్ 6 హోల్డింగ్స్ (మారిషస్) ట్రూడీ హోల్డింగ్స్, ఏవిపి 1 ఫండ్‌తో పాటు నిర్దిష్ట వ్యక్తిగత షేర్‌హోల్డర్లు ఉన్నారు. ప్రమోటర్లయిన భాస్కర్ సుబ్రమణియన్ (ఎండీ, సీఈవో), శ్రీవిద్య శ్రీనివాసన్ (చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్), అరుణాచలం శ్రీనివాసన్ కరపట్టు (ప్రెసిడెంట్ %-% గ్లోబల్ బిజినెస్) ఈ సంస్థను 2008లో ప్రారంభించారు. ఇందులో యాక్సెల్, అవతార్ వెంచర్స్, నార్వెస్ట్ వెంచర్ పార్ట్‌నర్స్, ప్రేమ్‌జీ ఇన్వెస్ట్ మొదలైనవి ఇన్వెస్ట్ చేశాయి. ఆదాయంపరంగా టాప్ 50 లిస్టెడ్ 'మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్' కంపెనీల్లోని 45 శాతం పైగా సంస్థలకు కంపెనీ సేవలందిస్తోంది. కంటెంట్ ప్రొవైడర్లు, డిస్ట్రిబ్యూటర్లు స్మార్ట్ టీవీలు, స్మార్ట్‌ఫోన్లు, అప్లికేషన్ల ద్వారా వీడియోలను అప్‌లోడ్ చేయడంలో క్లౌడ్ టెక్నాలజీతో సాంకేతిక సహకారం అందిస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో అమాగీ రూ. 1,162 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. కొత్త కస్టమర్లతో పాటు ప్రస్తుత కస్టమర్లు తమ ప్లాట్‌ఫాంను విస్తృతంగా వినియోగించుకుంటున్న నేపథ్యంలో 2023-2025 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో 30.70 శాతం వార్షిక వృద్ధిని సాధించింది.

## డి-పోచంపల్లి- చర్చి గాగ్గిల్లాపూర్ జరుగుతున్న
## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**కుత్బుల్లాపూర్ - జూలై 28(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణిలో దుండిగల్ మున్సిపల్ బీజేపీ ఆధ్వర్యంలో దుండిగల్ మున్సిపాలిటీ పరిది చర్చ్ గాగిల్లాపూర్ సర్వే నెంబర్ 214 మరియు డి పోచంపల్లి 120 లో అక్రమ నిర్మాణాలపై పిర్యాదు చేసిన బీజేపీ నాయకులుడి పోచంపల్లి 120 లో ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు కేటాయించిన భూమిని కొందరు వ్యక్తులు అక్రమ కట్టడాలు తొలగించి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కేటాయించిన స్థలాన్ని వాళ్ళకే దక్కేలా చెర్యలు తీసుకోవాలని మున్సిపల్ బీజేపీ నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించిన బీజేపీ సీనియర్ నాయకులు జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి గాగిల్లాపూర్ 214 లో ప్రభుత్వ భూమిలో కొందరు బయటి వ్యక్తులు రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది గత%శీ% లో ఎమ్మార్వో గారికి పిర్యాదు చేస్తే వాటిని కూల్చివేయడం కూడా జరిగింది మళ్ళీ 7 వ తేదిన సోమవారం అర్ధ రాత్రి 11 గంటల సమయంలో నిర్మాణాలు చేస్తుంటే సదరు నిర్మాణాలపై స్థానిక బీజేపీ నాయకులు ఎమ్మార్వో కు ఫోన్ ద్వారా పిర్యాదు చేయడం జరిగింది వెళ్ళి ఫొటోలు తీయమని వారే చెప్పడం జరిగింది. ఇలాంటి అక్రమ నిర్మాణాలు మీ ద్రుష్టికి తీసుకువస్తూ ఇంతకు ముందు ఇన్వార్డ్ లో ఇవ్వడం జరిగింది మస్జీద్ ల పేరుతో మధర్సాల పేరుతో నిర్మించి ఇతరులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్న వాటిని వెంటనే



తొలగించి అక్రమార్కుల పై చట్టరీత్యా చర్యలు తీసుకొని వారి నుండి ప్రభుత్వ భూమి కాపాడగలరని తమరితో మనవి చేస్తూ డబల్ బెడ్ రూమ్ ల మధ్యలో మరియు పక్కన సెట్ బ్యాక్ ఇతర అవసరాలకు వదిలిన స్థలాలు సైతం కబ్జాలు చేసి రాత్రికీ రాత్రి ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని మీ ద్రుష్టికీ తీసుకు వస్తూ లేని యెడల తక్కువకు వస్తుందని కొన్న అమాయకులు సామాన్యులు నష్ట పోవడం జరుగుతుంది ఈ కార్యక్రమం లో మున్సిపల్ బీజేపీ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షురాలు ఎన్ రోజా, మున్సిపల్ కోశాధికారి కొమ్ము ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచి ఆధ్వర్యంలో "స్వచ్ఛ భారత్, శుభ్రమైన భావి భారతానికి తొలి అడుగు"







**హైదరాబాద్ - జూలై 28:(నవభూమి ప్రతినిధి )** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ లో స్వచ్ఛ భారత్ క్లాస్‌రూమ్ కార్యకలాపం నేడు ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థులలో శుభ్రతపై అవగాహన పెంచడం, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను చిన్న వయసులోనే

# కొత్తగూడెం 1వ టౌన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు

**కొత్తగూడెం జులై 28 నవభూమి ప్రతినిధి:** మావోయిస్టు వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచన మేరకు కొత్తగూడెం 1వ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ఆధ్వర్యంలో విధుల్లో భాగంగా కొత్తగూడెం బస్ స్టాండ్ లో, లాడ్జిలో వాహనాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో వుంటూ ఎవరి మీద అనుమానాలు ఉన్న, గుంపులు గుంపులుగా జనాలు వున్నా వెంటనే 100 కి ఫోన్ చేయాలని కోరారు. అదే విధంగా పిర్యాదు చేసిన వారి సమాచారం గుప్తంగా ఉంటుందని తెలిపారు.






# హిందువుల వైకుంఠధామానికి 3.20 ఎకరాలు కేటాయించాల్సిందే

■ ఆకుల సతీష్

**కుత్బుల్లాపూర్ - జూలై 28:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో 2017 ,2020 కలెక్టర్/ఆర్డిఓ ఉత్తర్వుల ప్రకారం హిందూ వైకుంఠధామానికి 3.20 ఎకరాలు కేటాయించకుండా 1.20 ఎకరలు కేటాయిస్తామన్న రెవెన్యూ అధికారుల వైఖరికి నిరసనగా ఈరోజు ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగింది. సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో మూడు లక్షల హిందూ జనాభా గలిగిన నిజాంపేట్ కార్పొరేషన్ నందు హిందువుల కోసం నిజాంపేట్ బాచుపల్లి ప్రగతి నగర్ మూడు గ్రామాలకు కలిపి వైకుంఠధామం 10 ఎకరాల స్థలం కేటాయిస్తూ 2017లో అప్పటి కలెక్టర్ ఎం.వి.రెడ్డి కేటాయించడం (%జూతీశీషెవ అశీ: రాజ%/565/2017) జరిగింది. పది ఎకరాలు నందు కనీసం ఒక ఎకరం స్థలంతో కూడా వైకుంఠధామం ఏర్పాటు చేయకపోవడం బాధాకరం, మళ్లీ ఇందులో కేటాయించిన 10 ఎకరాల వైకుంఠధామాన్ని ముస్లిం (3.0%ఖుషె%) క్రిస్టియన్(3.20%ూజ%) హిందువులకు (3.20%ఖుషె%) కేటాయిస్తూ ఆర్డిఓ మల్లయ్య 2020లో ఉత్తర్వులు(%ాతీ.చీశీ. దీ%/129/2020) ఇవ్వడం జరిగింది, కానీ ఇప్పటివరకు హిందువులకు వైకుంఠధామం కోసం ఒక ఎకరంకూడాకేటాయించకపోవడం బాధాకరం, 2023 సంవత్సరంలో ముస్లిం మతస్తుల ఈద్గా కోసం 2 ఎకరాలు కేటాయించడం జరిగింది, కానీ ఇప్పటివరకు హిందువుల వైకుంఠధామం కోసం ఎలాంటి స్థలం కేటాయించకపోవడం అధికారులకు హిందువులన్న హిందూ ధర్మం పట్ల చిన్నచూపుగా కనిపిస్తుంది, కానీ సర్వే నెంబర్ 186 లో వివిధ అవసరాలకు ప్రభుత్వ భూమి ఇవ్వగా తక్కువ భూమి ఉంది అని 80 శాతం జనాభా ఉన్న దూలకు మాత్రం 1.20 ఎకరాలు స్థలం కేటాయించడానికి ఎమ్మార్వో కలెక్టర్కు ప్రొసిడింగ్ రాయడంపై తక్షణమే విరమించుకొని, మూడు ఎకరాలు కేటాయించే విధంగా కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేయడమే కాకుండా ఏమాత్రం తక్కువ కేటాయించిన ఊరుకునే ప్రసక్తిలేదనిహెచ్చరించారు.వీఎన్ఆర్విద్యా సంస్థల్లో ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలని. విమెన్ ఆర్ విద్యా సంస్థల్లో ప్రభుత్వ భూమి %�Gం% యు ఎల్ సి భూమి దాదాపు 11 ఎకరాలు పైచిలుకు ఆక్రమించుకొని అక్రమ







నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, వీఎన్ఆర్ కాలేజ్ మరియు స్కూల్ సంబంధించిన భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం 38.11 ఎకరాలే ఉండాలి కానీ వారి పూర్తి విస్తీర్ణం 52 ఎకరాలు ఉండడం పై సర్వే చేయాలని ,అదేవిధంగా సర్వే నెంబర్ 186 లో 1.36 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్నారు స్వాధీనం చేయాలని 2015 ఎమ్మార్వో ఇచ్చిన నోటీసుల ప్రకారం ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలని, అంతే కాకుండాసర్వేనెంబర్186,142,143,144 నందు ప్రభుత్వ భూమి సర్వే చేసి గుర్తించాలని, విద్యా సంస్థ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి మరియు ప్రభుత్వభూమిస్వాధీనంచేసుకోవాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి పిర్యాదు చేశారు.. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, శ్రీనివాస్ గౌడ్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న సరోగసీ, సంతానోత్పత్తి (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి

- సరోగసీ పేరుతో చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సంతానోత్పత్తి కేంద్రాలను తనిఖీలు నిర్వహించాలి
- ఏఐవైఎఫ్ బృందం వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్‌కు వినతి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

**ఉప్పల్ -నవభూమి:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న సరోగసీ, సంతానోత్పత్తి (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని, సరోగసీ పేరుతో చైల్డ్ ట్రాఫికింగ్ కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సంతానోత్పత్తి కేంద్రాలను తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కోఠిలోని రాష్ట్ర ప్రజా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ ఆర్.పుష్ప కు ఏఐవైఎఫ్ బృందం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సరోగసీ,సంతానోత్పత్తి (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) కేంద్రాలు ప్రభుత్వ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా నడుస్తున్నాయన్నారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ లో సరోగసీ పేరుతో అనధికారికంగా పిల్లలు లేని దంపతులకు సరోగసీ ద్వారా సంతానోత్పత్తి చేస్తామని చెప్పి 30-50 లక్షలు వసూళ్లు చేసి దంపతులను మోసం చేయడం సిగ్గు చేటు అన్నారు.రాష్ట్రంలో




వీర్య కణాల సేకరణ కేంద్రాల్లో ఈ అక్రమ దందాలు జరుగుతున్నా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.అండ పిండ అరాచకానికి హైదరాబాద్ లోని కొన్ని ప్రైవేట్ సంతానోత్పత్తి కేంద్రాలు దందాలకు తెరలేపడం సరికాదన్నారు.అక్రమ సరోగసీ, స్పెర్మ్,చిన్నారుల ట్రాఫికింగ్ రాకెట్ పై పోలీసులు ఉక్కుపాదం మోపి,దుర్మార్గులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత అరెస్టు అనంతరం బాగోతాలు ఒక్కొక్కటిగా బయట పడటం చూస్తే... సృష్టి ఆసుపత్రి వెనుక పలు పెద్ద ఆసుపత్రులు కూడా ఈ నీచ దందాకు పాల్పడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. 2023లోనే సృష్టి ఫర్టిలిటీ సెంటర్కు లైసెన్సు ముగిసినప్పటికీ, వైద్య శాఖ అధికారులు తెరవెనుక వెన్నుదన్నుగా అక్రమ కార్యకలాపాలకు వత్తాసు పలుకుతున్నారనే అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. సరోగసీ పై చట్టబద్దత ప్రకారం ప్రక్రియ చేయకుండా, డబ్బులే పరమావధిగా తప్పులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదేవిధంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ గుర్తింపు ఉన్న సంతానోత్పత్తి కేంద్రాల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ వినతి కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్,శ్రీమాన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బాలకృష్ణ,శివకుమార్,రాష్ట్ర సమితి సభ్యులు షేక్ మహమూద్,కళ్యాణ్,రాజేందర్,మధుకర్,విష్ణు పాల్గొన్నారు.